నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
గురువారం | 10 అక్టోబరు 2024 పేజీలు 8

# కాళరాత్రి దుర్గగా దర్శనమిచ్చిన అమ్మవారు

- శేష వాహనం పై అమ్మవారి గ్రామోత్సవం



సహస్ర దీపాలంకరణ సేవలో అమ్మవారు

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్యక్షేత్రంలో దసరా నవరాత్రుల్లో భాగంగా శ్రీ కామేశ్వరీ అమ్మవారు కాళరాత్రి దుర్గగా భక్తులకు దర్శనమిచ్చారు. బుధవారం ఉదయం శ్రీ కామేశ్వరీ సమేత మహానందీశ్వర స్వామి వార్లకు వేదపండితులు వేదమంత్రాలతో విశేష పూజలను నిర్వహించారు. యాగశాలలో నేటి ఉభయదాతలను కంకణ దారులను చేసి వేదపండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వర శర్మ, శాంతా రామ్‌భట్, ఆంజనేయ శర్మ, హనుమంత్ శర్మ ,ప్రత్యేక వేదపండితులు వైద్యనాథ

మిగతా 2లో

## సరస్వతీ నమస్తుభ్యం..

# వరదే కామరూపిణీ



ఉప్పరిపేటలో దుర్గామాత ప్రతిమను దర్శించుకున్న మంత్రి ఎన్ఎండి ఫరూక్

- శరన్నవరాత్రుల్లో వీణాపాణి వైభవం
- శ్రీ సరస్వతీ దేవి దివ్యదర్శనంతో భక్తుల్లో ఆనందం
- ఏడో రోజు ఒకే రూపంలో దుర్గామాత దర్శనం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఆతల్లి అనుగ్రహం ఉంటేనే ఎవరికైనా అక్షరం నేర్చుకుంటారు. చదువుల తల్లి శ్రీసరస్వతీ మాత దివ్య దర్శనంతో భక్తులు తన్మయత్వం చెందారు. శరన్నవరాత్రుల్లో వీణాపాణి వైభవందర్శించుకోవడానికిభక్తులు తెల్లవారు జామునే తమ చిన్నారులను తీసుకుని పలకాబలపం చేతబట్టించి ఆ తల్లివద్దకు వెళ్లి అక్షరాభ్యాసం చేయించారు. విద్యార్థులు పుస్తకాలు, పెన్నులు సరస్వతీమాత వద్ద ఉంచి తమ మొక్కులు తీర్చుకున్నారు. శరన్నవరాత్రుల్లో ఏడో రోజు బుధవారం అమ్మవారి మూలనక్షత్రం పురస్కరించుకుని సరస్వతీ మాతగా దుర్గామాత ఒకే రూపంలో భక్తులకు దర్శనం ఇవ్వడం శరన్నవరాత్ర ఉత్సవాలలో అరుదైన రోజు.అమ్మవారిని దర్శించినంతనే అన్ని కష్టాలు దూరమవుతాయని భక్తులు అమ్మవారిని తన్మయత్వంతో ఆలయాలకు వెళ్లి

మిగతా 2లో

# కాళరాత్రి అలంకారంలో భ్రమరాంబాదేవి

- గజవాహనంపై నాగాభరణుడు
- వర్షం కారణంగా గ్రామోత్సవం రద్దు
- నేడు మహా గౌరి అలంకారంలో అమ్మవారు..
- నంది వాహనంపై శ్రీశైలేశుడి విహారం

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** దసరా నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా ఏడవ రోజు బుధవారం అమ్మవారిని కాళరాత్రి రూపంలో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. నవదుర్గ స్వరూపాలలో ఏడవ రూపం ఈకాళరాత్రి దేవి నల్లటి దేహఛాయతో జుట్టు విరబోసుకుని పెడబొబ్బ నవ్వులతో రౌద్ర రూపంలో ఉంటుంది.ఈ దేవి చతుర్భుజాలను కలిగి ఉండి కుడివైపున అభయ హస్తం,వరద ముద్రను,ఎడమవైపు ఖడ్గం,లోహకంటకాని ధరించి ఉంటుంది. కాళరాత్రి స్వరూపం చూడటానికి రౌద్రంగా ఉన్నప్పటికీ ఈమె ఎల్లప్పుడూ శుభ ఫలితాలనిస్తుంది.అందుకే ఈమెను శుభంకరి అని కూడా పిలుస్తారు.దసరా మహోత్సవాల ఏడవ రోజు

మిగతా 2లో











గజవాహనం పై ఆసీనులై పూజలు అందుకుంటున్న స్వామి అమ్మవార్లు

## బన్ని ఉత్సవాన్ని

# ప్రశాంతంగా జరుపుకోవాలి

- కర్నూలు జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్



మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** దసరా పండుగను పురస్కరించుకొని అక్టోబర్ 12వతేదీ రాత్రి జిల్లాలో ప్రతిష్టాత్మకంగా జరిగే దేవరగట్టు శ్రీమాలమల్లేశ్వరస్వామి బన్ని ఉత్సవం ప్రశాంతంగా జరుపుకోవాలని, జిల్లా పోలీసు యంత్రాంగం అన్ని రకాల భద్రతా చర్యలు చేపట్టిందని కర్నూలు జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ తెలిపారు. బుధవారం ఆయన విలేకఖరులతో మాట్లాడారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా బన్ని ఉత్సవానికి 800మంది పోలీసులతో పటిష్ట

మిగతా 2లో

# బర్రెలకు.. బలామృతం..!

- గర్భిణీ స్త్రీలకు గర్భంలోని శిశువులకు పస్తులు
- బర్రెలను మేపుతున్న ఎమ్మెల్యే అనుచరులు
- ఆదోనిలో విచ్చలవిడిగా గుడ్లు, బాలామృతం అమ్మకాలు..!





బర్రెకు బాలామృతాన్ని మేతగా వేసిన దృశ్యం

గర్భస్థ శిశువుకు పోషకాహారంగా గర్భిణీ స్త్రీలకు అందించాల్సిన బాలామృతం బర్రెలకు అందిస్తున్నారు. అందించడం కాదండోయ్ బర్రెలకు అమ్ముకుంటున్నారు. పిల్లల కోడిగుడ్లను మింగిన ఆ గుడ్ల గూబలే గర్భిణీ స్త్రీలకు గర్భకోశం మిగిల్చుతున్నారు. తల్లి,పిల్లల కడుపు కొట్టి బలామృతాన్ని బర్రెలకు పెట్టి ఎంచక్కా మేపుతున్నారు. అమ్మగా వచ్చిన పైసలతో పండుగ చేసుకుంటున్న ఆదోని ఎమ్మెల్యే అనుచరుల దందాపై సూర్య ప్రత్యేక కథనం.

# ప్రణాళిక లక్ష్యాలను సాధించాలి

- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** డిసెంబర్ 31వతేదీలోపు 2వ దశ 100రోజుల ప్రణాళిక లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్‌బాష అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వందరోజుల లక్ష్యాలపై కలెక్టర్ జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అన్ని శాఖలకు సంబంధించి రెండవ దశ లక్ష్యాల సాధనపై కలెక్టర్

మిగతా 2లో



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష

# కాళరాత్రి అలంకారంలో భ్రమరాంబాదేవి

(మొదటి పేజీ తరువాయి)








రాత్రి ఈదేవిని పూజించాలి అని చెప్పబడుతుంది.దేవి దుష్ట శక్తులను నాశనం చేస్తుంది.ఈ దేవిని కేవలం స్మరిస్తేనే భూత, ప్రేత,పిశాచాదులు భయపడి పారి పోతాయని భక్తుల విశ్వాసం. ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక అలంకారం మండపంలోని స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉత్సవాల్లో భాగంగా ఉదయం స్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అమ్మవారికి శ్రీచక్ర అర్చన,నవావరణార్చన,విశేష కుంకుమార్చనలు,రుద్ర హెూమం,చండీహెూమం, చతుర్వేదపారాయణ,రుద్ర పారాయణ,చండీపారాయణ వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు చిన్నారులకు నిర్వహించే కుమారీ పూజలను కూడా శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించిన గజవాహనంపై అధిష్టింపచేసి అలంకార మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షం కారణంగా గ్రామోత్సవాన్ని అధికారులు రద్దు చేశారు.కాగా దసరా మహెూత్సవాల సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారుల ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయి. దేవతామూర్తుల వేషధారణ, బుట్ట బొమ్మలు రాజభటుల, డప్పువాయిద్యాలు, కోలాటాలు,వివిధ వేషధారణలు, యువకుల డ్రమ్స్,కోలాటం సాంప్రదాయ వృత్యాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. దసరా మహెూత్సవంలో భాగంగా ఎనిమిదివ రోజు గురువారం అమ్మవారిని మహాగౌరీ అలంకారంలో అలంకరించి శ్రీస్వామి అమ్మవార్లకు నంది వాహన సేవ నిర్వహించనున్నారు.

# బరెల్రకు.. బలామృతం..!

**ఆదోని మేజర్ న్యూస్ :** గర్భిణీస్త్రీలు, గర్భంలో ఉన్న శిశువులు క్షేమంగా, పౌష్టికంగా ఉండాలన్న లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాలామృతం పథకాన్ని ప్రవేశ పెట్టాయి. ఏటా కోట్లాది రూపాయల నిధులను మంజూరు చేస్తున్నాయి. ఆ నిధులతో తల్లి బిడ్డ బాగుకోసం కోడిగుడ్లు, బాలామృతం పేరుతో పిండిలను అందిస్తున్నాయి. వాటిపై ఎమ్మెల్యే అనుచరుల కళ్లు పడ్డాయి. ఆదోని ఎమ్మెల్యే పార్థసారధికి అత్యంత సన్నిహితుడుగా ఉన్న ఓ వైద్యుడు చేత ఈ తతంగాన్ని నడిపించారు.ఐదేళ్లపాటు వైసీపీలో నాయకుడిగా చలామణి అయిన ఓ నేత ఆ కాంట్రాక్టును దక్కించుకున్నారు.బడి పిల్లలకు అందించే కోడిగుడ్లను దారి మళ్లించారు. అంతటితో ఆగకుండా బాలామృతాన్ని బర్రెలకు మేపే పనిలో పడ్డారు. గర్భిణీస్త్రీలకు అందించాల్సిన బాలామృత పిండి ప్యాకెట్లను బర్రెల పాలు చేస్తున్నారు. సగం లారీ బాలామృత ప్యాకెట్ల పిండిని ఓ బర్రెల యజమానికి అమ్ముకొని సొమ్ము చేసుకున్నారు. వచ్చిన డబ్బుల్లో వాటాలు వేసుకొని ఎమ్మెల్యేతో కాంట్రాక్టు ఇప్పించిన వైద్యుడు తాను చెరిసగం పంచుకున్నారు.

**దారి మళ్లుతోంది ఇలా :** పాఠశాలలకు, అంగన్‌వాడి కేంద్రాలకు చేరాల్సిన కోడిగుడ్లు, బాలామృత సామాగ్రి దారి మళ్లుతోంది. ప్రభుత్వం నుంచి ఏజెన్సీ రూపంలో కాంట్రాక్టు దక్కించుకున్న వారితో ఎమ్మెల్యే అనుచరులు కుమ్మక్కు అయ్యారు. ఏజెన్సీల గోదాము నుంచి పాఠశాలలకు, అంగన్వాడి కేంద్రాలకు చేరాల్సిన కోడిగుడ్లు, బాలామృత పిండి ప్యాకెట్లు నేరుగా ఎమ్మెల్యే అనుచరుల అధీనంలోకి చేరిపోతున్నాయి. అక్కడి నుంచి కోడిగుడ్లు దుకాణాదారుల ఇళ్లలోకి వెళ్తే.. బాలామృత పిండి ప్యాకెట్లు మాత్రం బర్రెల షెడ్లలోకి వెళ్తున్నాయి. గర్భం దాల్సిన స్త్రీలకు గర్భంలో ఉన్న శిశువులకు ఆహారంగా ఉపయోగిపడాల్సిన కోడిగుడ్లు, బాలామృత పిండి ప్యాకెట్లు ఎమ్మెల్యే అనుచరులు జేబులు నింపుతున్నాయి. ఈ దందాన్ని నడుపుతున్న వారంతా ఎమ్మెల్యేకు అత్యంత సన్నిహితులు కావడంతో అధికారుల నోళ్లు మూతపడ్డాయి. ప్రతిరోజు ఆదోని ప్రజలకు నీతులు వల్లించే ఎమ్మెల్యే పార్థసారధి ఈ దందా తెలిసి కూడా మౌనం దాల్చడం వెనుక అనేక గుసగుసలు వినిపిస్తున్నాయి. ఆయనకు కూడ వాటాలు ఉన్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# సరస్వతీ నమస్తుభ్యం..వరదే కామరూపిణీ

(మొదటి పేజీ తరువాయి)









దర్శించుకుని కాయకర్పూరం సమర్పించుకున్నారు. వివిధ ఆలయాల్లో అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు శ్రీజగజ్జననీ మాతకు భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తూ తమ మొక్కులు చెల్లించుకుంటున్నారు. యాకుందేందు తుషార హరధవళా అంటూ భక్తులు అమ్మవారి స్తోత్రంతో అమ్మవారికి నీరాజనాలు పలికారు. దీంతో అమ్మవారి ఆలయాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. తొమ్మిది రోజులు చేసే పూజలు ఎంతో భక్తిని, ఉన్నతిని పెంపొందిస్తాయని అమ్మవారి కృప ఎల్లవేళలా ఉంటుందని భక్తుల నమ్మకం. మాతను ఉపాసిస్తే కష్టాలను గట్టేక్కించడమే కాకుండా ఏలోటు ఉండదని సర్వత్రా సిద్ధి విజయాలు వరిస్తాయని భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు చేశారు. పట్టణంలోని శ్రీచంద్రశేఖరస్వామి కాళికాంబ దేవి ఆలయంలో మూలవిరాట్ శ్రీకాళికాంబ మాత, వేదికపై మహాసరస్వతీదేవిగా దర్శనం ఇవ్వగా, అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పల్లకీలో ఏర్పాటు చేసి పల్లకీ సేవను నిర్వహించారు. శ్రీ బ్రహ్మనందీశ్వర స్వామి ఆలయంలో శ్రీపార్వతీమాత సరస్వతీదేవిగా, కామేశ్వరీదేవి అమ్మవారు శ్రీమహాగౌరిదేవిగా దర్శనమివ్వగా, సంజీవనగర్ కోదండ రామాలయంలో వెలసిన శ్రీకాశీవిశాలాక్షి అమ్మవారు శ్రీసరస్వతీదేవి అలంకరణలో, తెలుగుపేటలో వెలసిన శ్రీలక్ష్మీ నృసింహస్వామి ఆలయంలో మూల విరాట్‌లకు పంచామృతాభిషేకం, స్నపన తిరుమంజనం, అష్టోత్తర శతనామావళి పూజాదికాలు నిర్వహించగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన దుర్గామా ప్రతిమ సరస్వతీదేవిగా, మూలవిరాట్ స్వామి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారిశాలలో శ్రీవాసవీమాత సరస్వతీదేవిగా ఎంతో సుందరంగా పూల అలంకరణలో దర్శనమివ్వగా ఆర్యవైశ్యులు ఎంతో భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. రెండో దేవాలయంగా ప్రసిద్ధి చెందిన శ్రీజగజ్జననీ ఆలయంలో అమ్మవారికి కుంకుమార్చనలు, అభిషేకాలు నిర్వహించగా, శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. బాలాజీ కాంప్లెక్స్ అష్టలక్ష్మి ఆలయం, కోట సుంకులమ్మ, శ్రీనిమిషాంబ దేవి ఆలయాల్లో చిత్తారి క్షత్రియ సమాజ్ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయగా సరస్వతీదేవి అలంకరణలో అమ్మవారు దర్శనం ఇచ్చారు. బాలాజీ కాంప్లెక్స్ కల్యాణ మండపంలో అమ్మవారు మహాసరస్వతీదేవి అలంకరణలో దర్శనం ఇచ్చారు. ఆలయాలను విద్యుత్ బల్బులతో అలంకరించగా దేవాలయ నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు ఏర్పాటు చేశారు.

**ఉప్పరిపేట దుర్గామాత ప్రతిమను దర్శించుకున్న మంత్రి ఫరూక్:** నంద్యాల పట్టణంలోని 8వ వార్డు ఉప్పరిపేటలో దుర్గామాత ప్రతిమను న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రామచంద్రరావు, టీడీపీ యువ నాయకుడు ఫయాజ్‌లు దర్శించుకుని పూజలు చేశారు. వీరికి ఉప్పరి సురేష్‌కుమార్, సుబ్రమణ్యం, తదితరులు ఆహ్వానం పలికారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ దుర్గమ్మ ఆశీస్సులతో అందరూ బాగుండాలని భక్తులు నవరాత్రుల్లో ఎంతో నిష్టతో పూజలు చేస్తున్నారన్నారు. అమ్మవారి దయతో అభివృద్ధి పనులను కొనసాగించేలా చేయాలని పూజలు చేశారు. ఈకార్యక్రమంలో ప్రభాకర్‌రెడ్డి, ఈశ్వరయ్య, మహేంద్ర, చలంబాబు, ఆంజనేయుడు, దుర్గగౌఐడ్, ఉదయ్, సీఐ సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాళరాత్రి దుర్గాగా దర్శనమిచ్చిన అమ్మవారు

(మొదటి పేజీ తరువాయి)

శివాచార్యుల వేదమంత్రాలతో కలశ పూజ, బాలపూజ, సుమంగళి పూజలను నిర్వహించారు. అనంతరం గణపతి, నవగ్రహ, రుద్ర, చండీ హెూమాలను నిర్వహించారు.

**శేష వాహనంపై గ్రామోత్సవం :** దసరా నవ రాత్రుల్లో భాగంగా బుధవారం సాయంత్రం శ్రీ కామేశ్వరీ అమ్మవారు శేష వాహనంపై కాళరాత్రి దుర్గ అవతారంలో గ్రామోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా అమ్మవారిని ప్రత్యేక అలంకారాలతో కొలువుదీర్చి సహస్ర దీపాలంకరణ సేవను కన్నుల పండుగగా నిర్వహించారు. అనంతరం కాళరాత్రి అమ్మవారిని శేష వాహనంపై కొలువుదీర్చి గ్రామోత్సవ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. వేలాది మంది భక్తుల ఓంకార నమస్మరణలతో అమ్మవారి పల్లకి ఆలయ మాడా వీధుల్లో విహరించింది. ఈ కార్యక్రమాల్లో ఈవో శ్రీనివాసరెడ్డి, ఎఇఓ మధు, తదితర అధికారులు, భక్తులు పాల్గొన్నారు.



శేష వాహనంపై అమ్మవారి గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

# బన్ని ఉత్సవాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

భద్రత ఏర్పాట్లు చేశామన్నారు. ఇందులో 7మంది డీఎస్పీలు, 42మంది సీఐలు, 54మంది ఎస్ఐలు, 112మంది ఎఎస్ఐలు, హెడ్‌కానిస్టేబుళ్లు, 362మంది కానిస్టేబుళ్లు, 50మంది స్పెషల్‌పార్టీ పోలీసులు, 3పటాలన్ల ఏఆర్ పోలీసులు, 95మంది హోంగార్డులు బన్ని ఉత్సవం బందోబస్తు విధుల్లో పాల్గొంటారని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై జిల్లా పోలీసు యంత్రాంగం గట్టి నిఘా ఏర్పాటు చేసిందన్నారు. బన్ని ఉత్సవంలో ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి అల్లర్లు, నిప్పులు విసరడం వంటివి చేస్తే అలాంటి వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటమన్నారు. ప్రజల్లోచైతన్యం తెచ్చేందుకు అవగాహన నదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. దేవరగట్టు పరిసర గ్రామాల్లో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహిస్తున్నామన్నారు. దేవరగట్టు చేరుకునే పరిసర గ్రామాల్లోనూ, ప్రధాన రహదారుల్లోనే కాక చిన్న చిన్నదారుల్లోనూ బందోబస్తు, చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ఉత్సవంలో ఎలాంటి రక్త గాయాలు కాకుండా పూర్తిగా అదుపులోకి తీసుకవచ్చేందుకు కృషి చేస్తామన్నారు. బన్ని ఉత్సవంలో ఫైర్ సిబ్బంది, వైద్య సిబ్బంది, అంబులెన్స్ సర్వీసులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. బన్ని ఉత్సవం ప్రశాంతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. భక్తుల్లో మార్పు రావాలని, ఈ కర్రల సమరానికి స్వస్తి పలకాలని, దేవరగట్టు పరిసర ప్రాంతాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ప్రణాళిక లక్ష్యాలను సాధించాలి

(మొదటి పేజీ తరువాయి)

సమీక్షించారు. లక్ష్యాల సాధనలో వెనుకబడకూడదని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖకు సంబంధించి 100రోజుల ప్రణాళికలో భాగంగా చేపడుతున్న విత్తన పంపిణీ, పొలం పిలుస్తోంది తదితర కార్యక్రమాలను నిర్దేశించిన లక్ష్యాల మేరకు పూర్తి చేయాలని డీఏవోను ఆదేశించారు. తుగ్గలి గిరిజన సంక్షేమ పాఠశాలకు రూ. 4. 5లక్షలతో కాంపౌండ్‌వాల్ నిర్మాణానికి మంజూరు చేశామన్నారు. రవాణా శాఖకు సంబంధించి చిన్నటేకూరు వద్ద ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ నిర్వహణపై ఆరా తీశారు. చెత్త సంపద తయారీ కేంద్రాలను త్వరితగతిన ఆపరేషన్‌లోకి తీసుకరావాలన్నారు. పల్లె పండుగను విజయంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో సీపీవో హిమప్రభాకర్‌రాజు, డీఆర్‌వో చిరంజీవి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# శ్రీసరస్వతిదేవి అలంకరణలో అమ్మవారు

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని రాముల దేవాలయం సమీపంలో ఉన్న శ్రీవాసవి కన్యకాపరమేశ్వరిదేవి ఆలయంలో దేవి శరన్నవరాత్రుల సందర్భంగా అర్చకులు విశ్వంస్వామి అర్చకత్వమున బుధవారం శ్రీసరస్వతీదేవి అలంకరణలో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. అర్చన సేవా భక్తులు అత్తులూరి సుధాకర్ దంపతులు, చిన్ని శ్రీనివాసులు దంపతులు, చాటకొండ మద్దయ్య దంపతులు, వేముల లక్ష్మణస్వామి దంపతులు, తిరివీధి శేష దంపతులు, కె.వెంకటశేషఫణి దంపతుల ఆధ్వర్యంలో హోమంతో పాటు అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా సాయంత్రం ప్రసాద వితరణ చేసిన వారు సముద్రాల సురేష్‌బాబు, కల్లమడి రాజకుమారస్వామి, చాటకొండ సత్యనారాయణల ఆధ్వర్యంలో భక్తులకు విందు ఏర్పాటు చేశారు.



## కార్యకర్తల ప్రయాణం

# ఎటువైపో..!

### – అసలైన కార్యకర్తలు నలిగిపోవాల్సిందేనా..?

**ఆస్పరి, మేజర్‌న్యూస్ :** మండలంలో అభివృద్ధి సంక్షేమ పథకాలకు సంబంధించిన శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమాలకు స్థానిక టీడీపీ నాయకులు గైర్హాజరు అవుతుండడంతో నాయకుల ప్రయాణం ఏటువైపోనని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. బుధవారం ఆలూరు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ వీరభద్రగౌడ్ శెనగ విత్తనాల పంపిణీ కార్యక్రమానికి కొందరు టీడీపీ నాయకులు గైర్హాజరు కావడంతో విమర్శలు వెలువెత్తుతున్నాయి. కనీసం స్థానిక గ్రామ టీడీపీ నాయకులు హాజరుకాకపోవడంతో విమర్శలు రెట్టింపు అయ్యాయి. ఆస్పరి పట్టణంలో వైసీపీ ప్రభుత్వంలో స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే దాదాపుగా రూ.30లక్షలు పోగొట్టుకున్న, గట్టి పోటీ ఇచ్చి ఓడిపోయి జైలు పాలైన అభ్యర్థులకు కనీసం సమాచారం కూడా లేదు, మండల కేంద్రం ఆస్పరిలో ఎంతో విలువైన సామాజిక సేవా కార్యక్రమాలు గత ప్రభుత్వ హయాంలో నిర్వహించారు. అయితే ఆయా సామాజిక వర్గాలను ఆకర్షించడంలో టీడీపీ ఇంచార్జీ విఫలమవుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎన్నికల్లో టీడీపీ గెలుపు కోసం కృషి చేసిన కార్యకర్తలు నలిగిపోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందని వాపోయారు. ఆస్పరి మండలంలో సుమారు 33 గ్రామాలు 22 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. అత్యధికంగా బీసీ సామాజిక వర్గం ఉన్న వారిని ఆకర్షించడంలో విఫలమవుతున్నట్లు మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.

## మార్కెట్ యార్డు సెక్రటరీ పాత పద్ధతులు మార్చుకోండి...

**ఆదోని, మేజర్ న్యూస్ :** ఆదోని మార్కెట్‌యార్డు సెక్రటరీ రామ్మోహన్ రెడ్డి గత ప్రభుత్వంలో పని చేసిన అలవాట్లను మార్చుకోవాలని అమరావతి నగర్ 35వ వార్డు కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ పేర్కొన్నారు. బుధవారం ఆమె మాట్లాడుతూ, మార్కెట్‌యార్డు ఆదోని మున్సిపాలిటీ పరిధిలోని 35వ వార్డు అమరావతి నగర్ పరిధిలోకి వస్తుందని, ప్రభుత్వ కార్యక్రమాలు కౌన్సిలర్‌కు సమాచారం కూడ ఇవ్వకుండా ప్రజాప్రతినిధినైన నన్ను తీవ్రంగా అవమాన పరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో కార్యక్రమాలు నిర్వహించిన



మాట్లాడుతున్న కౌన్సిలర్

ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి అన్ని తానై మార్కెట్ యార్డులో కార్యక్రమాలు చూసుకొనే వారన్నారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఆదోని శాసనసభ్యులు డాక్టర్ పార్థసారధి ప్రభుత్వ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలను పాల్గొనేలా చూడాలని మార్కెట్‌యార్డు సెక్రటరీకి మార్పు రాకపోవడం చాలా దురదృష్టకరమని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఎమ్మెల్యే, జాయింట్ కలెక్టర్, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానన్నారు.

# ప్రజల శాంతి భద్రతలే మాకు ముఖ్యం

### జలదుర్గం ఎస్సై నాగార్జున



హుశేనాపురం, చంద్రపల్లె బస్టాండ్ జంక్షన్ల వద్ద ఏర్పాటు చేసిన సిసి కెమెరాలు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** ప్రస్తుతం నేరాలు చేసిన వ్యక్తులను గుర్తించాలంటే ఎంతో కీలకంగా మారిన సిసి కెమెరాలతోనే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, నేరం చేసి, తప్పించుకునే ప్రయత్నంలో ఎక్కడో ఒకచోట సిసి కెమెరాలకు నేరస్తులు, దుండగులు చిక్కడం జరుగుతుందని అందులో భాగంగానే ప్రజల శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకొని జలదుర్గం పోలీసుస్టేషన్ పరిధిలోని హుశేనాపురం బస్టాండ్ జంక్షన్ దగ్గర, చంద్రపల్లె బస్టాండ్ జంక్షన్ల దగ్గర గ్రామ పెద్దలు, గ్రామస్తుల సహాయ సహకారాలతో నంద్యాల జిల్లా ఎస్‌పి, డోన్ డిఎస్‌పి, ప్యాపిలి సిఐల ఉత్తర్వుల మేరకు ఆరు సిసి కెమెరాలను ఏర్పాటు చేసి నిఘా ఉంచడం జరిగిందని జలదుర్గం ఎస్సై నాగార్జున బుధవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సిసి కెమెరాలు డే అండ్ నైట్ విజన్ కలర్ పిక్చర్‌తో నాలుగు మెగా పిక్చర్ విజన్ కలిగి ఉండే విధంగా ఉన్నాయన్నారు.

## వీధి బాలల నిర్మూలనకై

# ఆకస్మిక తనిఖీలు

**కల్లూరు, మేజర్‌న్యూస్:** వీధి బాలల నిర్మూలనకై బుధవారం నగరంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కర్నూలు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలావెంకటశేషాద్రి, దిశ డీఎస్పీ కె.శ్రీనివాసాచారి, డీసీపీఎల్ వెంకటేశ్వర్లు, ఏసీపీఎల్ సాంబశివ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ జుబేదాబేగమ్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. రెండు బృందాలుగా ఏర్పడి తనిఖీలు నిర్వహించారు.



సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

జిల్లాను బాలల స్నేహపూర్వక జిల్లాగా తీర్చిదిద్దడానికి అందరూ సమిష్టిగా పనిచేయాలన్నారు.

# క్రైం స్పాట్

## పిడుగుపడి ఎద్దు మృతి



మృతిచెందిన ఎద్దు

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండలంలోని బొందిమడుగుల గ్రామంలో బుధవారం సాయంత్రం పిడుగు పడటంతో ఎద్దు మృతిచెందింది. గ్రామానికి చెందిన తలారి తీర్థమయ్య అనే రైతు తన పొలంలో ఎద్దును మేత మేసేందుకు వదిలారు. మెరుపులతో కూడిన పిడుగు ఎద్దుపై పడటంతో అక్కడికక్కడే ఎద్దు మృతిచెందింది. ఎద్దు విలువ రూ.60వేలుపైగా ఉంటుందని రైతు తెలిపారు. ప్రభుత్వమే నష్టపరిహారం చెల్లించి ఆ రైతులను ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## తుంగభద్ర నదిలో కర్ణాటక వాసి శవం లభ్యం

### ★ మంత్రాలయంలో గల్లంతు.. జోహరాపురంలో మృతదేహం



**(నందవరం), ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి:** మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనానికి వచ్చిన కర్నాటక భక్తుడు తుంగభద్ర నదిలో మంగళవారం గల్లంతు అయ్యారు.. బుధవారం ఉదయం నందవరం మండలం గంగవరం.. జోహారాపురం గ్రామాల మధ్య తుంగభద్ర నదిలో శవమై తేలారు అని నందవరం ఎస్ఐ శ్రీనివాసులు బుధవారం విలేఖర్లకు వెల్లడించారు. వివరాలు ఇలా ఉన్నాయి. కర్ణాటక రాష్ట్రం చిక్‌బళ్లాపూర్ జిల్లా గౌరీబిదనూరు తాలుక ద్వారగాన హల్లి గ్రామానికి చెంది గోవిందప్ప కుమారుడు సుబ్బరాయుడు( 41 )అనే వ్యక్తి మంత్రాలయం దగ్గర తుంగభద్ర నదిలో స్నానం ఆచరిస్తుండగా ప్రమాదవశాత్తు నదిలో కొట్టుకుపోయినట్టు కుటుంబసభ్యుల అయిన గంగాదర పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్టు తెలిపారు. మృతదేహానికి శవ పరీక్షలు చేపట్టి ఎలాంటి అనుమానాలు లేని కారణంగా పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి కుటుంబసభ్యులకు మృతదేహాన్ని అప్పగిచడం జరిగిందన్నారు.

## ప్రభుత్వ నూతన మద్యం పాలసీ టెండరు గడువు పెంపు

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ నూతన మద్యం పాలసీ టెండరు దరఖాస్తు చేసుకునే వారికి మరో రెండు రోజుల గడువు పెంచినట్లు ఎక్సైజ్ సీఐ కిషోర్‌కుమార్ తెలిపారు. బుధవారం ఆయన పట్టణంలోని పోలీసుస్టేషన్‌లో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించి 13 షాప్‌లకు ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు. వెలుగోడు పరిధిలోని మూడు షాప్‌లకు ఇప్పటి వరకు 12 మంది ధరఖాస్తు చేసుకున్నారని, ఆసక్తి గల వారు ఈ నెల 11వ తేదీ సాయంత్రం 7 గంటల వరకు ధరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ఈ నెల 14న డిప్‌ల ద్వారా షాప్‌లను కేటాయిస్తామని, 16 నుంచి షాప్‌లు ఓపెన్ అవుతాయన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



మాట్లాడుతున్న ఎక్సైజ్ సీఐ

## మద్యం షాపుల దరఖాస్తు గడువు పెంపు



**కోడుమూరు, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం మద్యం షాపుల దరఖాస్తు గడువు పెంచిందని ఎక్సైజ్ సి ఐ మంజుల బుధవారం తెలిపారు. మద్యం దరఖాస్తు గడువు నేటితో ముగిసింది అయితే గడువు మరో రెండు రోజుల పెంచిందని దరఖాస్తు దారులకు ఈ నెల 11వ తేదీ వరకు అవకాశం కల్పించిందొన్నారు. లక్కీడిప్పు డ్రా 14 వ తేదిన కర్నూలు జిల్లాపరిషత్ ప్రాంగణంలో జరుగుతాయాని తెలిపారు. లక్కీడిప్ లో గెలుపొందిన వారు మద్యం షాపులను బడి, గుడి లకు దూరంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. మద్యం షాపులను దరఖాస్తు చేసుకొనేవారు రు 2/లక్షలు చెల్లించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. లక్కీడిప్ లో గెలుపొందినవారు మిగిలిన మొత్తాన్ని దశలవారీగా చెల్లించాల్సి ఉంటోందన్నారు. కోడుమూరు స్టేషన్ పరిధిలోని 14 మద్యంషాపులకుగాను బుధవారం నాటికి 350 దరఖాస్తులు వచ్చాయని సిఐ తెలిపారు.

## నేరాలను తగ్గించేందుకు

# ప్రజలు సహకరించాలి : డీఎస్పీ

- దొంగతనాలు జరగకుండా నిఘానేత్రంతో ప్రత్యేక చర్యలు
- హెల్మెంట్ వాడండి
- ప్రమాదాల నుంచి కాపాడుకోండి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పోలీసు డివిజన్ పరిధిలో నేరాలను తగ్గించి శాంతిభద్రతలకు భంగం కలగకుండా ఉండాలని ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, నేరాల శాతాన్ని తగ్గించేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని డిఎస్పీ రామాంజి నాయక్, సిఐ సురేష్‌కుమార్ రెడ్డిలు అన్నారు. బుధవారం పట్టణంలోని ఎంఎం ఫంక్షన్‌హాల్ నందు రోడ్డు ప్రమాదాలు, హెల్మెంట్ ధరించడం, దొంగతనాలు, సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్ఐ నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ రామాంజి నాయక్ మాట్లాడుతూ జన్‌లో దొంగతనాలు అధికమయ్యాయని, వాటిని నివారించేందుకు పోలీసు శాఖ తరపున ప్రత్యే చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇంటిని వదిలి ఊరికి వెళ్లే వారు పోలీసులకు సమాచారం అందిస్తే ఆప్రాంతంలో గస్తిని ముమ్మరం చేస్తామని అన్నారు.





అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న డిఎస్పి రామాంజి నాయక్

దొంగతనాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఉంచి వారి నుంచి సొమ్మును కూడా రికవరీ చేయడం జరుగుతుందని అన్నారు. నేరాల శాతాన్ని పూర్తిగా తగ్గించాలంటే ప్రజలకు పోలీసులకు సహకరించాలన్నారు. అలాగే ఆత్మకూరు పట్టణంతో పాటు డివిజన్ పరిధిలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసి ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. ఎవ్వరైనా అనుమానితులుగా కనిపించినా, దొంగబంగారు లాంటివి విక్రయిస్తున్నట్లు తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం ఇస్తే వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అన్నారు. ప్రస్తుతం రోడ్డుప్రమాదాలు పెరిగి చిన్న వయస్సులోనే ప్రాణాలు కోల్పోయి కుటుంబాలకు సోకాన్ని మిగిలుస్తున్నారని రోడ్డు భద్రతా సూత్రాలను ప్రతి ఒక్కరు పాటించి రోడ్డు ప్రమాదాల నుంచి బయట పడాలన్నారు. హెల్మెంట్ తప్పకుండా వాడడంతో పాటు సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్‌చేయడం, అతివేగంగా వాహనాన్ని నడపడం లాంటివి మానుకోవాలని అన్నారు. బెట్టింగ్ వలలో పడి ఎందరో మోసపోతున్నారని సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండి వాటి జోలికి ఎవ్వరు పోవద్దని సూచించారు. నేరాలను తగ్గించి శాంతి భద్రతలను కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు పోలీసులకు బాధ్యతగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు, వాహన దారులు, డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.

సూర్య

గురువారం | 10 అక్టోబర్ 2024

## టీడీపీ సభ్యత్వంతో బీమా సౌకర్యం

### - పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి

**కల్లూరు, మేజర్‌న్యూస్:** టీడీపీలో సభ్యత్వం ఉంటే అది మా కుటుంబ సభ్యుడితో సమానమని పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి అన్నారు. బుధవారం తమ స్వగృహంలో టీడీపీ సభ్యత్వంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రూ.100లతో సభ్యత్వం తీసుకుంటే రూ.5లక్షల వరకు బీమా సౌకర్యం ఉంటుందన్నారు. మీ కుటుంబానికి కష్టం వస్తే ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా పిల్లల చదువులకు సాయం అందుతుందన్నారు. లక్షమందికి తగ్గకుండా సభ్యత్వ నమోదు చేఆస్తమన్నారు. పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు గౌరు వెంకటరెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ పెరుగు పురుషోత్తంరెడ్డి, బ్రహ్మణపల్లె నాగిరెడ్డి, శైలజయాదవ్, ఓర్వకల్లు మండల కన్వీనర్ రామాంజనేయులు, కల్లూరు అర్బన్ 16వవార్డుల ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

## సరస్వతిదేవిగా భక్తులకు అమ్మవారి దర్శనం



**కర్నూలు రూరల్ మేజర్ న్యూస్ :** కర్నూల్ మండలంలో దేవి నవరాత్రులలో భాగంగా రోజుకో రూపంలో దర్శనమిస్తున్న అమ్మవారు బుధవారం చదువుల తల్లి సరస్వతి దేవిగా దర్శనమిచ్చారు. కర్నూలు మండలంలోని బి తాండ్రపాడు గ్రామంలోని సాయి అమృత శ్రీనిధి ఎన్రిచ్ హెూమ్స్ స్కంద కాలనీలకు సంబంధించిన భక్తులు అమ్మవారి ముందు చిన్నారులకు చదువుకునే విద్యార్థులకు పుస్తకాలను అమ్మ చెంత ఉంచి అక్షరాభ్యాసం చేయించారు. త్రిశక్తి స్వరూపిణి అయిన దుర్గాదేవి తనలోని నిజరూపాన్ని సాక్షాత్కరింప చేయడమే మూల నక్షత్రం నాడు చేసే అలంకార విశిష్టత చింతామణి జ్ఞాన నీల, ఘట,కిణి అంతరిక్ష మహా సరస్వతులుగా సప్త నామాలతో పూజింపబడే ఆ చదువుల తల్లి సరస్వతి ప్రాణుల నాలుక పైన నర్తించే బుద్ధి ప్రదాయిని అని సరస్వతి నమస్తుభ్యం వరదే కామరూపిణి విద్యారంభం కరిష్యామీ సిద్ధిర్భవతు మే సదా పద్మపత్ర విశాలాక్షి పద్మకేసర వర్ణని నిత్యం పద్మాలయాదేవి సామంపాతు సరస్వతి అంటూ ఆ చదువుల తల్లిని ప్రార్థిస్తే జ్ఞానానికి లోటుండదని విద్యార్థులకు పెద్దలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీలకు సంబంధించిన భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు చేశారు.

## రైతుల కోసమే పొలం పిలుస్తోంది

**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** రైతుల కోసమే ప్రభుత్వం పొలం పిలుస్తోంది కార్యక్రమం చేపట్టిందని శాస్త్రవేత్త రవికిషోర్, అన్నారు. బుధవారం మండల పరిధిలోని నన్నూరు మీది వేముల గ్రామాల్లో వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖలు కలిసి మండల వ్యవసాయ అధికారి సుధాకర్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఏరువాక కేంద్రం నుండి శాస్త్రవేత్త రవి కిషోర్ జిల్లా వనరుల కేంద్రం నుండి వ్యవసాయాధికారి నాగసరోజమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్తి కంది పొగాకు ఆముదం లో వచ్చు చీడపీడలు తెగుళ్ల గురించి తెలియజేశారు.ద

## కాళరాత్రి అలంకారంలో శ్రీ చౌడేశ్వరీమాత



**బనగానపల్లె, మేజర్‌న్యూస్ :** నందవరం శ్రీ చౌడేశ్వరీదేవి దేవస్థానం నందు శ్రీ దేవి శరన్నవరాత్రులలో భాగంగా 7వరోజు చౌడేశ్వరీమాత కాలరాత్రి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అమ్మవారికి అభిషేకం, నిత్యార్చన, విశేష పూజలు నిర్వహించి యాగశాల నందు ఆవాహిత దేవతా పూజలు ఛండీ పారాయణం నిర్వహించడం జరిగింది. అనంతరం అమ్మవారు కాళరాత్రి అలంకారంలో భక్తులను అనుగ్రహించారు.

## సాంఘీక గిరిజన సంక్షేమ వసతి గృహాల తనిఖీ



వసతి గృహంలోని విద్యార్థులకు అందించే సరుకు నిల్వలను పరిశీలిస్తున్న కలెక్టర్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**నంద్యాల పట్టణంలోని బొమ్మలసత్రంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గిరిజన సంక్షేమ వసతి గృహాలను బుధవారం రాత్రి జిల్లా కలెక్టర్ రాజకుమారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. సాంఘిక, గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో మరుగుదొడ్లు, మంచినీటి సరఫరా, డ్రైనేజీ, రహదారి సౌకర్యం, విద్యుత్ మరమ్మతులకు సంబంధించిన పనులకు ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు. హాస్టళ్ళల్లోని పనికిరాని వస్తువులను వేలం వేసి వసతిగృహాలను శుభ్రంగా ఉంచాలన్నారు. విద్యార్థులకు దసరా సెలవులు ఉన్నందున విద్యార్థులు వచ్చేలోపు శుభ్రంగా ఉంచాలని ఆమె ఆదేశించారు. మూడు రోజుల అనంతరం తాను మళ్ళీ వసతి గృహాలను సమీక్షిస్తానని ఆలోగా పూర్తి చేయాలని సాంఘిక, గిరిజన హాస్టళ్ళ అధికారులను ఆదేశించారు. సంక్షేమ వసతి గృహంలోని గదులు, స్టోర్‌రూం, కిచెన్, డైనింగ్ హాల్, మరుగుదొడ్లు, తదితర వాటిని పరిశీలిస్తూ పరిశుభ్రంగా లేకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. స్టోర్‌రూంలో నిల్వ ఉంచిన బియ్యం, ఇతర సరుకుల నాణ్యతను పరిశీలించారు. సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, గిరిజన సంక్షేమ అధికారి వెంకటశివప్రసాద్, ఇంజనీరింగ్ అధికారులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## వైభవంగా సాగుతున్న దసరా ఉత్సవాలు



శ్రీ సరస్వతిదేవి అలంకరణలో అమ్మవారు

**కల్లూరు, మేజర్‌న్యూస్:** కల్లూరు మండలంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మంగళవారం 7వరోజు అమ్మవారు శ్రీసరస్వతిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నుంచి అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు, హోమాలు, అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చిలమకూరి రాజశేఖరయ్య, వైస్ ప్రెసిడెంట్ గుంత రామలింగేశ్వరయ్య, కార్యదర్శి ఇటిక్యాల సత్యనారాయణ, కోశాధికారి ఇల్లూరి రంగనాయకులు, ఉప కార్యదర్శులు నిచ్చెనమెట్ల రవీంద్రుడు, రామక్రిష్ణ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



సరస్వతి అలంకారంలో అమ్మవారు

## సరస్వతిదేవి అలంకారంలో అమ్మవారు

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** కోవెలకుంట్లలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవాలయంలో బుధవారం అమ్మవారు శ్రీ సరస్వతి దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పెండే కంటి సుబ్రమణ్యం ఆధ్వర్యంలో మహిళలు అమ్మవారికి ప్రత్యేక అలంకరణతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే పలు సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టారు. సంజీవ దత్త అనే 11 ఏళ్ల బాలుడు భగవద్గీతకు సంబంధించి 700 వచనాలు కంఠస్థంతో వినిపించి పలువురిని ఆకట్టుకున్నాడు. మహిళలు అమ్మవారి పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం నాయకులు పెండేకంటి నాగరాజు, అభిలాష్, రాజా, ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.

### జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ క్రీడాకారుల

## ఆనందోత్సవాలు



క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతున్న దస్తగిరిరెడ్డి



ఆనందోత్సవాలతో క్యాంపు ఫైర్ నిర్వహిస్తున్న సాఫ్ట్‌బాల్ క్రీడాకారులు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** 42వ జాతీయ సాఫ్ట్‌బాల్ పోటీలు నంద్యాల జిల్లా కేంద్రంగా నిర్వహిస్తుండగా పోటీల్లో పాల్గొనే క్రీడాకారుల జట్లు విజయం సాధిస్తూ ఫైనల్ వైపు దూసుకుని పోతున్నాయి. జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలు విజయవంతంగా సాగుతుండడంతో పోటీల నిర్వాహకులు డాక్టర్ రామకృష్ణారెడిడ, డాక్టర్ దస్తగిరిరెడ్డి ఆధ్వర్యంలో ఎన్‌జిలో కాలనీ శ్రీగురురాజ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో క్రీడాకారులతో క్యాంపు ఫైర్ నిర్వహించారు. క్యాంపు ఫైర్‌ను డాక్టర్ దస్తగిరిరెడ్డి, హేమంత్‌రెడ్డిలు ప్రారంభించారు. అర్ధరాత్రి వరకు సాగిన క్యాంపు ఫైర్‌లో 23రాష్ట్రాలకు చెందిన సాఫ్ట్‌బాల్ క్రీడాకారులు పాల్గొన్నారు. సాఫ్ట్‌బాల్ పోటీల్లో క్రీడాకారుల ప్రదర్శించాల్సిన తీరును, కొత్తరకం మెళకువలను ఒకరికొకరు పంచుకున్నారు. ఈసందర్భంగా దస్తగిరిరెడ్డి మాట్లాడుతూ జాతీయస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనే అవకాశం కొందరికే దక్కుతుందని ప్రతి క్రీడాకారుడు అవకాశాలను సద్వినియోగం చేసుకుని విజయం వైపు వెళ్లాలని సూచించారు. హేమంత్‌రెడ్డి మాట్లాడుతూ ఉత్సాహవంతులైన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తాము ముందుంటామనిత ఇలాంటి క్రీడా పోటీలు అయినా నిర్వహించడమే మా లక్ష్యమని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో డైరెక్టర్లు మౌలాలిరెడ్డి, షేక్షావలిరెడ్డి, జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ ప్రతినిధులు, జట్ల కార్యదర్శులు, మేనేజర్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## సరస్వతి దేవి అలంకరణలో అమ్మవారి దర్శనం

- ★ మంత్రాలయం, గురజాలకు పోటెత్తిన భక్తులు
- ★ మంచాలమ్మ వారికి వివిధ దళాలతో అలంకరణ

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** దసరా శరన్నవరాత్రుల వేడుకలు ఏడవ రోజు అమ్మలగన్న అమ్మ వాసవి కన్యకాపరమేవ్వరి దేవి, మహాకాళిచ కనకదుర్గ అవతారిణి బుదవారం భక్తులకు చదువుల తల్లి సరస్వతీ దేవిగా దర్శనం భాగ్యం కల్పించారు.. ఎమ్మిగనూరు వీవర్స్ కాలనీ మైదానంలో కొలువుదీరిన దుర్గాదేవిని సరస్వతీదేవి అలంకారణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అలాగే నందవరం మండలం టి. సోమలగూడూరు గ్రామంలో శ్రీ మాతా పెద్దమ్మతల్లి భక్తులు బుదవారం సరస్వతీ దేవిగా అలంకరించగా పూజలు అందుకున్నారు. వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయంలో కూడా అమ్మవారు సరస్వతీ దేవిగా అలంకరించగా ఆలయంలో పూజలు అందుకున్నారు.



సుశీలమ్మ, సుంకులమ్మ, రేణుక ఎల్లమ్మ, జంబులమ్మ అలయాల్లో వివిద అలంకారణలో అమ్మవారు భక్తులకు దర్శన బాగ్యం అందించారు.. మంత్రాలయంలో గ్రామదేవత శ్రీ మంచాలమ్మ బుదవారం పూజాదళాల ( మారేడు, తులసీ, గరక, దర్భ, బిల్వ, తమల) ఆకులు అలంకరణతో భక్తులను కనువిందు గావించారు.. శ్రీ మఠం పీఠాదిపతులు ప్రీ సుభుదేంద్రతీర్థులు అమ్మవారికి అర్చన, అభిషేకం, మహామంగళహారతి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నందవరం మండలం పసిద్ద పుణ్యక్షేత్రం శ్రీ రామలింగేశ్వర ఆలయంలో పర్వతవర్ధనీ దేవి విశిష్ట అలంక రణలో దర్శనం అందించారు.

**నేడు దుర్గాష్టమి .. అలయాల్లో ఆద్యాత్మిక శోభ**

దసరా శరన్నవరాత్రుల వే డుకలకు ఎనిమిదవ రోజు ఎంతో విశిష్టత నెలకుంది.. దుర్గాష్టమిగా భక్తులు అమ్మవారిని ఎంతో భక్తి శ్రద్దలతో ఉపవాస దీక్షలు భూని కొలుస్తారు.. చదువులతల్లి సరస్వతిదేవిని కొలిచి తమ పిల్లలకు విద్యాభ్యాసం చేపడతారు.. పాండవులు శమీ వృక్షంపై ఆయుధాలు దాచి అరణ్యావాసం చేపట్టిన పిదప యుద్దానికి శమీ వృక్షంపై దాచిన ఆయుధీలతో యుద్ధంలో గెలుపు పొందినందుకు దుర్గాష్టమి రోజున వ్యాపారులు విజయాలు కలగాలని వారివారి ఆయుదాలకు ఆయుద పూజ చేపడతారు.. దసరా శరన్నవరాత్రుల్లో ఇలా దుర్గాష్టమికి ఎంతో ప్రాముఖ్యత నెలకుంది..



పెళ్లి కానుక పంపిణీ

# పునః ప్రారంభం : బి.సి రాజారెడ్డి

– 2022లో ప్రారంభమైన పెళ్లికానుక

– 2024 ఎన్నికల కోడ్‌తో ఆగిన వైనం

**బనగానపల్లె, మేజర్‌న్యూస్ :** బనగానపల్లె ఆయా గ్రామాలకు చెందిన నవ వధువు కోసం ఉచితంగా పెళ్లికానుక పంపిణీ కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభించినట్లు బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బి.సి రాజారెడ్డి తెలిపారు. ఈమేరకు బుధవారంనాడు కోవెలకుంట్ల మండలం సౌదరదిన్నె గ్రామానికి చెందిన వెండికట్ల మస్తాన్‌బి, హుసేన్ బాబు దంపతుల కుమార్తెకు పెళ్లికానుక అందజేశారు. ఈ సందర్భంగా బి.సి రాజారెడ్డి మాట్లాడుతూ తన తల్లిదండ్రులు కీ.శే బి.సి గుర్రెడ్డి, బి.సి లక్ష్మమ్మల జ్ఞాపకార్థం నియోజకవర్గంలోని గ్రామాలలో వివాహం చేసుకోబోయే నూతన వధూవుకు ఉచితంగా పెళ్లికానుక అందజేయడం జరుగుతుందని 2022 నుండి పెళ్లికానుక పంపిణీని ప్రారంభించామని గుర్తు చేశారు. ఇప్పటి వరకు 1081 మందికి పెళ్లికానుక అందజేశామని 2024 ఎన్నికల కోడ్‌తో పెళ్లికానుక కార్యక్రమాన్ని



పెళ్లికానుక అందజేస్తున్న బి.సి రాజారెడ్డి

వాయిదా వేశామన్నారు. ప్రస్తుతం పెండ్లిళ్ల సీజన్ ప్రారంభం కావడంతో పెళ్లికానుక పంపిణీ కార్యక్రమాన్ని పునఃప్రారంభించినట్లు ఆయన తెలిపారు. 3000వేల రూపాయలు విలువ చేసే పెళ్లి కానుకలో పెళ్లి కుమార్తెకు చీరె, పెళ్లికుమారుడికి సియారాం కంపెనీ షర్ట్, పాయింట్ ఉంటాయని కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు పెళ్లికానుక అందజేస్తున్నట్లు బి.సి రాజారెడ్డి తెలిపారు. వధువు తరపున పెళ్లికార్డు తీసుకొని వచ్చి తనను సంప్రదిస్తే వారికి పెళ్లికానుక అందజేస్తామన్నారు. పెళ్లికూతురు తరపు వారికి మాత్రమే పెళ్లికానుక అందిస్తామని ఈ విషయం గమనించాలని కోరారు. బనగానపల్లె నియోజకవర్గంలోని బనగానపల్లె కోవెలకుంట్ల, సంజామల, కొలిమిగుండ్ల, అవుకు మండలంలోని గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ వాణిజ్య విభాగం జిల్లా అద్యక్షుడు టంగుటూరి శీనయ్య, జంగంశెట్టి, భరతుడు, అవుకు మండల టీడీపీ నాయకుడు వంగల పరమేశ్వర రెడ్డి, యాగంటిపల్లె ఉప సర్పంచ్ మౌళీశ్వర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి బుద్ధి ప్రదాయిని



**బండిఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** దేవీ శరన్నవరాత్రుల్లో భాగంగా 7వ రోజు కాకనూరులోని శ్రీ శారదా పీఠం నందు మూల నక్షత్రం నందు శ్రీ శారదా అమ్మవారు సరస్వతిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం గణపతి పూజ, అమ్మవారికి పంచామృతాభిషేకం, గణపతి హోమం, మహా సరస్వతి హోమం, అక్షరాభ్యాసం, సామూహిక కుంకుమార్చన, మహా నివేదన, మహా మంగళహారతి నిర్వహించామని పీఠాధిపతులు తెలియజేశారు. ఈ సందర్భంగా పీఠాధిపతి శివయోగేంద్ర సరస్వతి స్వామి వారు మాట్లాడుతూ అమ్మవారు శ్వేత పద్మాన్ని అధిష్టించి వీణ, కమండలం, అక్షర



హోమం నిర్వహిస్తున్న పీఠాధిపతులు

మాలను ధరించి అభయముద్రతో వీరాజిల్లే శ్రీ సరస్వతి దేవి అలంకాలంలో దర్శనమిచ్చారన్నారు. దేవీకి ఉన్న అనేక నామాలలో శ్రీ శారదాదేవీ నామం అతి విశిష్టమైనది. బ్రహ్మచైతన్య స్వరూపిణిగా సరస్వతి దేవిని పురాణాలు అభివర్ణించాయన్నారు. త్రిశక్తి స్వరూపాయల్లో సరస్వతి మూల శక్తి రూపం సంగీత, సాహిత్యాలకు అధిష్టాన దేవత సరస్వతి దేవి, తల్లిని ఆరాధించడం వల్ల బుద్ధి, వికాసం, విద్యా లాభం కలుగుతాయని తెలియజేశారు. అనంతరం అమ్మవారి దర్శనార్థం వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేసి సరస్వతి దేవి ఆశీస్సులు కలగాలని ఆకాంక్షించారు.

శ్రీసరస్వతి దేవి అలంకారంలో దర్శనమిచ్చిన

## వాసవీమాత



శ్రీసరస్వతి దేవి అలంకారంలో శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవి శరన్నవరాత్రి మహోత్సవాలను పట్టణంలోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భీమిశెట్టి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. బుధవారం శ్రీవాసవీ కాన్యకాపరమేశ్వరి దేవి ఆలయంలో దేవిశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు శ్రీకన్యకా పరమేశ్వరి అమ్మవారు శ్రీసరస్వతీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. నక్షత్రం బుధవారం ఉదయం నుంచి అమ్మవారికి రుద్రాభిషేకం, రుత్విగ్వరణ పూజలు, కుంకుమార్చన, గణపతిహోమం, పాశుపథహోమం, దుర్గా హోమం, శ్రీసూక్త హోమాలతోపాటు ప్రత్యేక పూజులు జరిగాయి. రాత్రి అమ్మవారికి శ్రీసరస్వతీ దేవి అలంకారం, అలంకార పూజలు, అలంకార దర్శనాలు , ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆశ్వయుజ శుద్ధ షష్టి మూలనక్షత్రం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ గావించారు.

## పప్పుశనగ విత్తనాలను సద్వినియోగం చేసుకోండి

– టీడీపీ ఇన్‌ఛార్జీ వీరభద్రగౌడ్



పప్పుశెనగ విత్తనాలను పంపిణీ చేస్తున్న టీడీపీ ఇంచార్జీ

**ఆస్పరి, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ఎంతో ఆశయంతో రైతులను ఆదుకునేందుకు సబ్సిడీపై రవి సీజన్‌లో పంపిణీ చేస్తున్న సబ్సిడీ శెనగ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని ఆలూరు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జీ వీరభద్రగౌడ్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని జోహారాపురం గ్రామ రైతులకు సబ్సిడీ శెనగ విత్తనాలను టీడీపీ ఇంచార్జీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీడీపీ ఇంచార్జీ మాట్లాడుతూ, ఆస్పరి మండలానికి 6,300 క్వింటాళ్ల అవసరం ఉండగా, ప్రస్తుతం 4,391 క్వింటాళ్ల శెనగ విత్తనాలను మంజూరు అయ్యాయన్నారు. క్వింటం ధరలో 25శాతం సబ్సిడీ కల్పించామన్నారు. రైతులకు సబ్సిడీ కింద వివిధ రకాల వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పరమరెడ్డి, తిమ్మన్న, జెడ్పిటీసీ దొరబాబు, సర్పంచు మూలింటి రాధమ్మ, ఆంజనేయ, కెడిసిసి డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర, ఎంపిటీసీలు నరసప్ప, బినిగేరి నారాయణ, సంజప్ప, వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ భూముల్లో మట్టి తవ్విన అక్రమార్కులపై

## కఠిన చర్యలు చేపట్టాలి



**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని శకునాల గ్రామంలో వెలసిన కాశీ రామేశ్వర స్వామి ఆలయ భూముల్లో మట్టిని తవ్విన అక్రమార్కులపై కఠిన చర్యలు చేపట్టాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు కార్మిక సంఘం జిల్లా సహాయకార్యదర్శి నాగన్న ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో దేవుని ఆస్తులు భూములు మాన్యాలు కాపాడడంలో దేవదాయ శాఖ ఉన్నతాధికారులు విఫలమయ్యారని ఆలయ భూములలో మట్టిని త్రవ్వి పరిశ్రమలకు అక్రమార్కులు అమ్ముకున్నారని అదేవిధంగా కాలబుగ్గ రామేశ్వర స్వామి ఆలయానికి వచ్చిన ఆదాయాన్ని మింగేసిన వారిపై సమగ్రమైన విచారణ జరిపించాలని అన్నారు అనంతరం తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి చంద్రబాబు నాయుడు సిఐటియు మండల కార్యదర్శి షాజహాన్ రైతు సంఘం నాయకులు వెంకటేశ్వర్లు ప్రజాసంఘాల నాయకులు చాంద్ భాషా మాసం భాష నాగరాజు భాస్కర్ దస్తగిరి మల్లికార్జున శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఎస్‌పి, కలెక్టర్‌లను కలిసిన

## ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్‌గా బాద్యతలు చేపట్టిన ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి బుధవారం నంద్యాల జిల్లా ఎస్‌పి అధిరాజ్‌సింగ్ రాణాను ఎస్‌పి కార్యాలయంలో, నంద్యాల జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియాని కలెక్టర్ కార్యాలయంలో పుష్పగుచ్ఛం అందించి మర్యాదపూర్వకంగా కలిశారు.



నంద్యాల జిల్లా ఎస్‌పి, కలెక్టర్లను కలిసిన ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి

## సరస్వతి దేవిగా అమ్మవారు దర్శనం

**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** మూల నక్షత్రం దసరా శరన్నవరాత్రి ఉత్సవాల భాగంగా లొద్దిపల్లె నన్నూరు హుస్సేనాపురం, శకునాల, బ్రాహ్మణపల్లి గ్రామాలలో ఏర్పాటుచేసిన అమ్మవారి ప్రతిమవిగ్రహాలు సరస్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. లొద్దిపల్లె గ్రామంలో గ్రామ అర్చకులు రాజశేఖర్ శర్మ వేదమంత్రాలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు అమ్మవారి అలంకార విశిష్టత త్రిశక్తి స్వరూపిణి అయిన దుర్గాదేవి తనలోని నిజరూపాన్ని సాక్షాత్కరింప చేయడమే మూలా నక్షత్రం నాడు చేసే అలంకార విశిష్టత చింతామణి, జ్ఞాన,నీల, ఘట, కిణి, అంతరిక్ష,మహాసరస్వతులుగా సప్త నామాలతో పూజింపబడే ఆ చదువుల తల్లి సరస్వతి ప్రాణుల నాలుకపై నర్తించే బుద్ధి ప్రదాయిని తెలియజేశారు. భక్తుల కొరకు ఏడు గంటల నుండి 9 గంటల వరకు ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. అనంతరం భక్తులకు దుర్గమ్మ కమిటీ సభ్యులు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



దేవరగట్టు బన్నీ ఉత్సవాలకు ఏర్పాట్లను

## ముమ్మరం చేసిన అధికారులు

**హొళగుంద, మేజర్‌న్యూస్:** హొళగుంద మండలం దేవరగట్టు మాళమల్లేశ్వరస్వామి విజయదశమి బన్నీ ఉత్సవాలకు ఏర్పాట్లను ఆయా శాఖాల అధికారులు బుధవారం ముమ్మరం చేశారు.జిల్లా అధికారుల ఆదేశాల మేరకు దేవరగట్టు దేవాలయం కింద పరిసర ప్రాంతాల్లో గ్రామ పంచాయితీల కార్యదర్శులు సిబ్బందిలతో శ్యానిటేషన్ చేపట్టారు.భారీగా వీధి దీపాలను వేయించారు.విద్యుత్ అధికారులు విద్యుత్ అంతారాయం కలగకుండా లైన్‌లలో పర్యవేక్షించారు.తాగునీటి సౌకర్యాలు,వైద్యా శిబిరాలు,ఇతర శాఖాల ఆధికారులు ఏర్పాటను చేపట్టారు.ఉత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలను తీసుకోవాలని జిల్లా అధికారులు సూచించడంతో మండల స్థాయి ఆధికారులు ఏర్పాట్లలో



ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

నిమగ్నలైయ్యారు. జిల్లా ఎస్పీ బిందిమాధవ్ ఆదేశాల మేరకు, పత్తికొండ డిఎస్పీ వెంకటరామయ్య సూచనాలకు గ్రామాల్లో బన్నీ ఉత్సవాలపై ఆలూరు సిఐ శ్రీనివాస్‌నాయక్,ఎస్ఐ బాలనరసింహులు, ఎంపిడిఓ విజయలలిత,డిప్యూటీ తహశీల్దార్ నిజాముద్దీన్ ప్రజలకు అవగాహన కల్పించారు.ఉత్సవాలను ప్రశాతంగా జరుపుకోవాలని గ్రామాల ప్రజలకు తెలియజేశారు. దేవరగట్టు ఏర్పాట్ల కార్యక్రమం లో గ్రామ కార్యదర్శులు రాజశేఖర్, సఫి, రంగస్వామి, విఆర్ఓ దా మోధర్, నెరణికి, నెరణికి తాండ, కొత్తపేట గ్రామస్తులు పాల్గొన్నారు.

సూర్య

గురువారం | 10 అక్టోబరు 2024

## ఆంధ్ర చెస్ అసోసియేషన్ వైస్ చైర్మెన్ గా ఎన్నుకోబడ్డ డాక్టర్ రవి కృష్ణ

-ఆంధ్ర చెస్ అసోసియేషన్ నిర్వాహక కార్యదర్శిగా ఎన్నుకోబడ్డ రామసుబ్బారెడ్డి.

- "అన్నెం"ను సత్కరించిన తపాల శాఖ..-తపాల శాఖచే "తెలుగు పండిట్"కు సత్కారం..



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తెలుగు పండితులు అన్నెం శ్రీనివాసరెడ్డిని ప్రపంచ తపాలా దినోత్సవం సందర్భంగా నంద్యాలలో బుధవారం ఘనంగా సత్కరించారు... శ్రీనివాస రెడ్డి ఇటీవల "తపాలా సేవలకు వందనం"పేరుతో తపాలా సేవల ప్రాముఖ్యతపై కవిత రాసి "తెలుగు వెలుగు సాహిత్య జాతీయ వేదిక"నిర్వహించిన అంతర్జాల సమావేశంలో పఠించి అభినందనలు అందుకొని ప్రశంసా పత్రాన్ని పొందారు. తన కవితల ద్వారా తపాలా సేవలకు ప్రాచుర్యం కల్పిస్తున్న శ్రీనివాసరెడ్డిని నంద్యాల పోస్టల్ సూపరిండెంట్ ఎ.శ్రీనివాసరావు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సూపరిండెంట్ పార్వతి ,పోస్టల్ సిబ్బంది షంషున్నిసా ,రాఘవేంద్ర శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాలపాడులో బిందె సేవా



**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో వెలసిన శ్రీమత్కన్యకాపరమేశ్వరీదేవి ఆలయంలో శరన్నవరాత్ర ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాలలో భాగంగా ఏడవ రోజు బుధవారం ఉదయంనుండి మధ్యాహ్నం వరకు మూలా నక్షత్రం నందు బిందే సేవ కార్యక్రమం నిర్వహించి గ్రామంలో అమ్మవారును ఊరేగింపు నిర్వహించగా ఆర్యవైశ్య సోదరులు తమ తమ ఇళ్ల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి శ్రీసరస్వతిదేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చింది. ఈసందర్భంగా అమ్మవారును పల్లకి పై ఆలయంలో ఊరేగింపు అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ దేవి నవరాత్రుల మహోత్సవ కార్యక్రమాలను వేదపండితులు వెల్లాల జనార్ధన శర్మ. ఓరుగంటి కిషోర్ శర్మ బృందంతో కలిసి ఆలయ అర్చకులు బణగాణాపల్లె రవికుమార్ ఆధ్వర్యంలో సోమవారం ప్రాతఃకాల పూజలో భాగంగా ఆదిత్యాది నవగ్రహ జపములు, మహానైవేద్యం, మహామంగళ హారతి, తీర్థ ప్రసాద వినియోగం కార్యక్రమాలకు ఉభయదారులు ముడియ ం జనార్ధనరావు ధర్మపత్ని నాగేంద్రమణి, మట్టా లక్ష్మణ్కుమార్ ధర్మపత్ని హరిత దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ముడియం నరసింహారావు, కోశాధికారి మధవ నరసింహ్మయ్య, ఉపాధ్యక్షులు రామక్రిష్ణ, ఎం.సురేష్ బాబు. కార్యదర్శి గోపాలక్రిష్ట్. ఉప కార్యదర్శి వెంకట రమేష్లు పాల్గొన్నారు.

# రెచ్చిపోయిన చైన్ స్నాచర్లు

2.5 తులాల బంగారు చైన్ అపహరణ

**కర్నూల్ క్రైమ్ ,మేజర్ న్యూస్ :** కర్నూల్ నగరాన్నే అడ్డాగా చేసుకున్న చైన్ స్నాచర్లు రెచ్చిపోయి ఓ మహిళ మెడలోంచి దాదాపు రెండున్నర తులాల బంగారు చైను లాక్కెళ్ళిన సంఘటన బుధవారం నగరంలోని మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. గత కొంతకాలంగా చైన్ స్నాచర్లు నెలలో మూడు సార్లు కర్నూల్ నగరానికి వచ్చి దర్జాగా చైన్ స్నాచింగ్ లకు పాల్పడి వెళ్తున్నారు. జిల్లా పోలీసులకు చుక్కలు చూపిస్తున్నారు. ఇంత వరకుగతంలో పోయిన చైన్లు రికవరీ కాకముందే మళ్లీచైన్స్నాచర్లు రెచ్చిపోతూనే ఉన్నారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బుధవారం నగర శివారులోని (డాక్టర్స్ కాలనీ) ఓల్డ్ హౌసింగ్ బోర్డ్ ప్రాంతంలో ఎన్ నాగలక్ష్మి భర్త నాగ శివయ్య అను దంపతులు నివాసముంటున్నారు. ఉదయాన్నే నాగలక్ష్మి ఇంటిముందు క్లీన్ చేస్తూ ఉండగా ఇద్దరు దొంగలు నల్ల జాకెట్ వేసుకుని తలకు హెల్మెట్ పెట్టుకుని పల్సర్ బైక్ పైన వచ్చి ఈమె మెడలో ఉన్న దాదాపు రెండున్నర తులాల బంగారు చైన్ను లాక్కెళ్లారు.ఆమె దొంగల వెంట పడ్డా కేకలు వేసిన ప్రయోజనం లేకుండా పోయింది. వెంటనే వెంకటలక్ష్మి స్థానిక మూడో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి ఆ ప్రాంతంలో సిసి ఫుటేజ్ ని పరిశీలించి నాగలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని సీఐ మురళీధర్ రెడ్డి తెలిపారు.

# మద్యం దుకాణాలకు గడువు పెంపు ..



మాట్లాడుతున్న ఎక్సైజ్ సీఐ రామాంజనేయులు

**మిడుతూరు మేజర్ న్యూస్ :** మద్యం దుకాణాలకు గడువు పెంచినట్లు నందికొట్కూరు ఎక్సైజ్ సీఐ రామాంజనేయులు అన్నారు. ఈ సందర్భంగా బుధవారం మిడుతూరు పోలీస్ స్టేషన్లో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రెండు మద్యం దుకాణాలకు మిడుతూరు షాపు1కు 7 మిడుతూరు షాప్ 2, 8 దరఖాస్తు లుచేసుకున్నారని ఇంకా దరఖాస్తు చేసుకోవాల్సిన అభ్యర్థులు ఈ నెల 11వ తారీకు వరకు గడువు పెంచడంతో ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఎక్సైజ్ సీఐ అన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు రెండు లక్షల రూపాయలు కట్టి ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఎంపికైన అభ్యర్థులు ఒక్కొక్క షాపుకు 55 లక్షలు రూపాయలు డిపాజిట్ చేయాలని ఆయన అన్నారు డిపాజిట్ 55 లక్షలు 6 విడతలుగా చెల్లించాలని ఆయన అన్నారు ఇంకా ఈ మండలంలో దరఖాస్తు చేసుకోవాల్సిన అభ్యర్థులు ఈనెల 11వ తేదీ లోపల చేసుకోవాలని సీఐ రామాంజనేయులు అన్నారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సుబ్బయ్య పాల్గొన్నారు.

# అన్నా క్యాంటీన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ



అల్పాహారాన్ని వడ్డిస్తున్న భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలో బుధవారం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నా క్యాంటీన్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె ఐదురూపాయలకే నాణ్యమైన అల్పాహారాన్ని ప్రజలకు వడ్డించి వారితో కలిసి అల్పాహారాన్ని తిన్నారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ చెప్పిన మాట ప్రకారం ఆళ్లగడ్డలో అన్నా క్యాంటీన్ను ప్రారంభించామని వైసిపి నాయకులు కూడా ఇది మంచి కార్యక్రమం అని అంటున్నారని బయటపడి చెప్పడం లేదన్నారు. ఐదు రూపాయలకే అన్నం దొరికే అన్నా క్యాంటీన్లను అధికారంలోకి వచ్చిన వెంటనే వైసిపి ప్రభుత్వం ఎందుకు మూసి వేయించారో వారికే తెలియదన్నారు. పేద ప్రజల కడుపుకొట్టే ఆలోచన ఎలావచ్చిందో వారికే తెలియాలన్నారు. ఆళ్లగడ్డ పట్టణంలో రెండు అన్నా క్యాంటీన్ లను ఏర్పాటు చేస్తామని గతంలో మాట ఇచ్చామని త్వరలోనే రెండవ అన్నా క్యాంటీన్ ను ప్రారంభిస్తామన్నారు. మున్సిపాలిటీ లోనే కాకుండా మండల కేంద్రాలలో కూడా అన్నాక్యాంటీన్ ఏర్పాటు చేసేవిధంగా ప్రభుత్వం త్వరలోనే నిర్ణయం తీసుకోబోతుందని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియఅన్నారు. నాణ్యమైనఆహారాన్ని మూడు పూటలా ప్రజలందరికీ అన్నా క్యాంటీన్ లు అందుబాటులో ఉండడం జరుగుతుందన్నారు. వైసిపి నాయకులు ఆళ్లగడ్డలో అరాచకాలు, అన్యాయాలు జరుగుతున్నాయని ప్రెస్ మీట్ లలో చెప్పారని మంచి పనులు జరుగుతుంటే మాత్రం ముందుకు రారని ఎద్దేవా చేశారు. కలెక్టర్ దగ్గరకు వెళ్లి సర్పంచ్లకు నిధులు రాలేదని బిల్లులు పెట్టలేదని కలెక్టర్ దగ్గరకు వెళ్లి వైసిపి నాయకులు ఫిర్యాదు చేశారని ప్రభుత్వం ఏదైనా సమావేశాలు పెడితే వైసిపి కౌన్సిలర్లు, ఎంపీటీసీలు సమావేశాలకు రారని జీతాలు బిల్లులు పెట్టాలని అడుగుతున్నారన్నారు. వారికి ఒకటే చెబుతున్నానని ఇది ప్రజల ప్రభుత్వం అని ఏదో ఊహించుకొని సమావేశాలకు రాకూడదని ఆలోచన పక్కన పెట్టాలన్నారు. ప్రజలందరికీ సేవ చేసేలా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లు డాక్టర్ రామలింగారెడ్డి, నాయబ్ రసూల్ , కమిషనర్ వెంకటరామిరెడ్డి, కౌన్సిలర్ హుస్సేన్ భాష, టిడిపి నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, చింతకుంట్ల రామశేఖర్ రెడ్డి,బద్రి సుధాకర్ రెడ్డి, సింగం వెంకట సుబ్బమ్మ, జనసేన నాయకులు మైలేరి మల్లయ్య తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మానసిక ఆరోగ్యంతోనే విజయం సాధ్యం

- పనిచేసే ప్రదేశంలో మానసిక ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి
- అధిక పని ఒత్తిడిని అధిగమించడానికి క్రమం తప్పకుండా విరామం తీసుకోవాలి
- మానసిక వైద్య నిపుణులు డాక్టర్ చైతన్యకుమార్ నేరెళ్ల
- నేడు ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం



మానసిక వైద్య నిపుణులు డాక్టర్ చైతన్యకుమార్ నేరెళ్ల

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** ఉరుకు పరుగుల జీవితంలో ప్రస్తుత సమాజంలోని మనిషి అనేక ఒత్తిళ్లకు గురవుతున్నాడు. పనుల కోసం, తిండితిప్పల కోసం అనేక ప్రదేశాలకు వెళ్లి పనుల్లో నిమగ్నమయ్యి తన ఆరోగ్యాన్ని కూడా మరచిపోతున్నాడు. అదేవిధంగా ఉద్యోగులు ఒకవైపు ఇంటి బాధ్యతలు, పిల్లల సంరక్షణ మరోవైపు ఉద్యోగ బాధ్యతల వల్ల అనేక మానసిక ఒత్తిళ్లకు గురవుతున్నారు. అలా మానవ సమాజంలో పని ఒక అంతర్భాగమైపోయింది. ఒక మనిషి తన జీవిత కాలంలో యుక్తవయస్సు నుంచి రిటైర్డ్ అయ్యేదాకా తన సహచరులతో ఎంతో అనుబంధాన్ని ఏర్పరుచుకుంటాడు. ఈబంధాలు, పనిచేసే చోట మంచి వాతావరణం, యాజమానితో ఉండే సంబంధాలు.. ఇవన్నీ ఒక మనిషి యొక్క మానసిక ఆరోగ్యాన్ని ఎంతో ప్రభావితం చేస్తాయి' అని ప్రముఖ మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ చైతన్యకుమార్ నేరెళ్ల అన్నారు. అక్టోబర్ 10వ తేదీన (నేడు) 'ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం' సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా బుధవారం మానసిక ఆరోగ్యం ప్రాముఖ్యత గురించి డాక్టర్ చైతన్యకుమార్ వివరించారు. 'పనిచేసే ప్రదేశంలో మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి' అనే నినాదంతో ఈ ఏడాది ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం జరుపుకుంటున్నాం. ప్రతి ఒక్కరికీ పనిచేసే ప్రదేశాలలో ఒత్తిడి అనేది సర్వసాధారణమైన విషయం. అయితే ఒత్తిళ్లను జయించకపోతే అనేక రకమైన శారీరక, మానసిక రుగ్మతలు, సమస్యలు తలెత్తే అవకాశం లేకపోలేదు. ఆరోగ్యకరమైన వాతావరణంలో పని చేయడం, సరైన సమయపాలన పాటించడం, సమస్యలు ఎదురైనప్పుడు సహచరులకు అలాగే యజమాని దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించుకోవడం, పనిలో అప్పుడప్పుడు కొంత విరామం తీసుకోవడం, వేళకి భోజనం చేయడం, యోగా, ధ్యానం లాంటివి చేయడంతో పాటు కుటుంబ సభ్యులతో కాస్తసమయాన్ని వెచ్చించడం.. ఇవన్నీ ఉద్యోగి ఒత్తిళ్ల నుంచి కొంతవరకు బయట పడవచ్చు. అయితే ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నా లేక విజయం సాధించాలన్నా ప్రతిమనిషి తన మనసును ప్రశాంతంగా, ఆహ్లాదంగా ఉంచుకోవడం ప్రధానంగాచూసుకోవాలి. ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని పనిచేసే ప్రదేశాలలో కార్మికులు, ఉద్యోగులతో పాటు ప్రతి ఒక్కరూ మానసిక ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని డాక్టర్ చైతన్యకుమార్ తెలిపారు.

# వాసవీమాతను దర్శించుకున్న బి.సి రాజారెడ్డి



పూజలు నిర్వహిస్తున్న బిసి రాజారెడ్డి



అమ్మవారి సేవలో బి.సి రాజారెడ్డి

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె పట్టణంలోని కొండాపేటలో వెలిసిన శ్రీ వాసవీ మత్కకన్యకాపరమేశ్వరీ అమ్మవారిని దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సరస్వతి అలంకారంలో అమ్మవారు దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సరస్వతీదేవి అలంకారంలో కొలువుదీరిన వారిని బనగానపల్లె మాజీ సర్పంచ్ బి.సి రాజారెడ్డి దర్శించుకున్నారు. వారు ఆలయానికి చేరుకోగానే ఆర్యవైశ ప్రముఖులు వారికి ఘనస్వాగతం పలికారు. అనంతరం శ్రీ వాసవీమాతకు ప్రత్యేక పూజలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దసరా శరన్నవరాత్రిలో ఉత్సవాలను ఆర్యవైశ్యులు అత్యంత వైభవంగా నిర్వహిస్తారని ఆర్యవైశ్యులందరూ ఐక్యంగా ఉండి ఈ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడం సంతోషించదగ్గ విషయమని ఆర్యవైశ్యులకు బి.సి కుటుంబం అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు. పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు గాదంశెట్టి వేణుగోపాల్, టంగుటూరి శీనయ్య, శ్రీరామ వెంకట సుబ్రమణ్యం, నల్లగట్ల శివయ్య, గుండా రవికుమార్, జక్కా నాగరాజు, రామకృష్ణయ్య, శివచంద్రయ్య, కాసుల జంగంశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

## బిందె సేవలో పాల్గొన్న టంగుటూరు శీనయ్య

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బిందె సేవలో ప్రపంచ ఆర్యవైశ్య సంఘం జిల్లా అద్యక్షులు టంగుటూరు శీనయ్య పాల్గొన్నారు. పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ దేవీశరన్నవరాత్రులలో భాగంగా అమ్మవారికి బిందె సేవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సేవలో పెళ్లికాని యువకులు మాత్రమే పాల్గొనడం జరుగుతుంది. బుధవారం మూలనక్షత్రం ఉదయం 5గంటలకు అమ్మవారిశాల నుండి ప్రారంభమై పురవీధుల గుండా ఉత్సవం కొనసాగి తిరిగి అమ్మవారిశాలకు చేరుకోవడం జరిగింది. ఆర్టీసీ బస్టాండు సమీపంలో టంగుటూరి శీనయ్య కార్యాలయం వద్ద ఆయన బిందె సేవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలను చేశారు. ఈ కార్యక్రమంలో నూకల జశ్వంత్ తాళంకి ఆనంద క్రిష్ణ, గూండా వెంకి, భరతుడు, జంగం సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.



సూర్య



# ఆంధ్ర చెస్ అసోసియేషన్ వైస్ ఛైర్మెన్‌గా డాక్టర్ రవికృష్ణ

**నిర్వాహక కార్యదర్శి..రామ సుబ్బారెడ్డి**

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** ఇటీవల విజయవాడలో జరిగిన ఆంధ్ర చెస్ అసోసియేషన్ సర్వ సభ్యసమావేశంలోనూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. నంద్యాల జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులుగా డాక్టర్ రవి కృష్ణ, కార్యదర్శిగా రామ సుబ్బారెడ్డి చదరంగం అభివృద్ధికి చేసిన కృషికి గుర్తింపుగా డాక్టర్ రవి కృష్ణ ఆంధ్ర చెస్ అసోసియేషన్ వైస్ ఛైర్మన్



గా, రామ సుబ్బారెడ్డి నిర్వాహక కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. ఈసందర్భంగాడాక్టర్‌రవి కృష్ణ, రామ సుబ్బారెడ్డిలను రామకృష్ణ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్



రామకృష్ణారెడ్డి, శ్రీగురు రాఘవేంద్ర విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ దస్తగిరి రెడ్డి, కళారాధన సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు డాక్టర్ మధుసూ దనరావు, ఐఎంఏ నంద్యాల అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ వసుధరాణి, డాక్టర్ పనీల్, రాష్ట్ర ఐఎంఏ సంయుక్త కార్యదర్శి డాక్టర్ విజయభాస్కర్‌రెడ్డి, ఎన్.ఆర్.జి. చెస్ అకాడమీ గౌర వ అధ్యక్షులు రాజేష్ అభినం దనలు తెలిపారు. డాక్టర్ రవికృష్ణ,రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ చదరంగం అభివృద్ధికి, కృషి చదరంగం క్రీడా కారులను ప్రోత్సహించడానికి భవిష్యత్తులో తమకృషి కొనసాగిస్తామన్నారు.

# మల్లెల అల్ ఫ్రెడ్ రాజు సామాజిక సేవలు అభినందనీయం..

**మల్లెల దంపతులకు ఘనంగా సన్మానం**



మల్లెల దంపతులను సత్కరిస్తున్న దృశ్యం

**ఎమ్మిగనూరు టౌన్ మేజర్ న్యూస్ :** నిన్నువలె నీపొరుగు వారిని ప్రేమించు అన్న మాటకు మల్లెల అల్ ఫ్రెడ్ రాజు చేస్తున్న సేవలు అభినందనీయమని, తన సేవలు చిరకాలం ప్రజల్లో బ్రతికి ఉండాలని పూలే అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షురాలు ప్రతిభ భారతి సామాజిక సేవకుడు మార్కెట్ యార్డ్ సూపర్వైజర్ యు రాము పేర్కొన్నారు. స్థానిక కుర్ని కళ్యాణ మండపంలో ముందుగా మహనీయులు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మల్లెల దంపతులు అల్ ఫ్రెడ్, మల్లెల సునీలమ్మలకు శాలువా పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మల్లెల మాట్లాడుతూ గత 20 సంవత్సరాలు నుండి తను చేసిన అనేక సామాజిక సేవ కార్యక్రమాలు అనాథలు దిక్కులేని వారు వికలాంగులకు పేదలకు విద్యా వైద్యం ఉపాధి చూపుతూ, విజయవాడ వరద బాధితులకు నిరాశ్రయులైన వారికి పదిలక్షల విలువగల నిత్యావసర సరుకులు అందజేసి నిన్ను వలే నీ పొరుగు వారిని ప్రేమించు అన్న మాటకు తను చేసిన సేవలు ద్వారా తనకు మంచి పేరు కంటే ఆత్మకు సంతృప్తినిచ్చాయని తెలిపారు.నా సేవలకు గుర్తించి నాకు సన్మానం చేయడం చాలా సంతోషాన్నిచ్చిందని తెలిపారు. అనంతరం పలువురు మాట్లాడుతూ మల్లెల అల్ ఫ్రెడ్ రాజును ఆర్థిక ఇబ్బందులవలన సహాయము అడిగితే లేదన్నమాటకు అర్థం తెలియదని తనసేవలు కారణంగా ఎంతో మంది స్థిరపడి మంచి స్థాయిలో ఉన్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు చిక్కం జానయ్య, టిడిపి నాయకులు కదిరి కోట ఆదెన్న, రిటైర్డ్ టీచర్ ఏపీ ఈరన్న, పాత్రికేయులు జయరాజు, ఐవైఎం టౌన్ ప్రెసిడెంట్ ముల్లా ఇస్మాయిల్, ప్రసాద్ మనోహర్, నరసన్న జనసేన పార్టీ నాయకులు రామకృష్ణ, లక్ష్మన్న నాగరాజు యువరాజు సల్మాన్ రవి ప్రతిభ భారతి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో పోటీల్లో ఆళ్లగడ్డ వైపు చూసేలా అభివృద్ధి ..యువ నాయకుడు భూమా

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** క్రీడా అభివృద్ధికి రాష్ట్రంలో ఆళ్లగడ్డను అభివృద్ధి చేస్తానని మంచి భవిష్యత్ ఉంటుందని, ప్రభుత్వం కూడా క్రీడాభివృద్ధికి కృషి చేస్తోందని నంద్యాల జిల్లా హ్యాండ్‌బాల్ అసోషియేషన్ అధ్యక్షుడు,ఆళ్లగడ్డ నియోజకవర్గ తెలుగు యువత నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి అన్నారు.చాగలమర్రి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో 53 వ రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ సీనియర్ మెన్ చాంఫియన్‌షిఫ్ పోటీలను బుధవారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో క్రీడాభివృద్ధికి భూమా కుటుంబం అన్నివిధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. రాష్ట్రంలోని 18 జిల్లాల జట్లు ఈ పోటీలలో పాల్గొన్నాయని,ఈ పోటీలలో ప్రతిభ కనబరచిన వారిని గుర్తించి హర్యానాలో జరిగే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనే ఆంధ్ర రాష్ట్ర జట్టును ఎంపిక చేస్తామని నిర్వహకులు తెలిపారు.కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు అన్సర్‌భాష, నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ స్పోక్ పర్సన్ చల్లా నాగరాజు యాదవ్ పాఠశాల కమిటీ



హ్యాండ్‌బాల్ పోటీలను ప్రారంభిస్తున్న భూమా

ఛైర్మను గౌస్‌మోహిద్దీన్,టిడిపి నాయకులు కొలిమి హుసేన్ వలి,షరీఫ్,మౌళాలి,హనీఫ్,జెట్టి నాగరాజు,సమీద్దీన్, గఫార్ ఫ్రూట్ మహబూబ్‌భాష,భాస్కర్ రెడ్డి,అబ్దుల్లా,మాబులాల్,యుద్దాని,గంగుల ప్రతాప్, హ్యాండ్‌బాల్ అసోషియేషన్ ప్రధానకార్యదర్శి శ్రీనివాసులు, కార్యనిర్వాహక కార్యదర్శి రామాంజనేయులు,జిల్లా కార్యదర్శి మహబూబ్ బాషా,సంయుక్త కార్యదర్శి కడ్డీ మహబూబ్‌భాష,పిడిలు దాదాపీర్,షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ నాయకున్ని పరామర్శించిన భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి



**దొర్నిపాడుమేజర్,న్యూస్ః** మండలంలోని చాకరాజువేముల గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు వడ్లముడి మల్లేష్ చౌదరి ఇటీవల హైదరాబాద్‌లోని ప్రవే టు ఆసుపత్రిలో మోకాలికి శస్త్ర చికిత్స చేసుకొని ఆసుపత్రి నుండి ఇంటికి రావడం జరిగింది. విషయం తెలుసుకున్న ఆళ్లగడ్డ టీడీపీ యువనాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి అతని స్వగ్రామంలో కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన త్వరగా కోలుకోవాలని పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గ పాల్గొనాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువనాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి, టీడీపీ నాయకులు భూమా బ్రహ్మానంద రెడ్డి, భూమా సందీప్ రెడ్డి, భూమా ప్రతాప్ రెడ్డి, వడ్లముడి మల్లేశ్వరీ చౌదరి, లింగూట్ల వెంకటనాయుడు, లింగూట్లరమణయ్య,అమరేశ్వర యాదవ్, గ్రామ సర్పంచ్ వరప్రసాద్, మాజీ సర్పంచ్ నాగన్న, శ్రీను, లైన్‌మెన్ నరసింహుడు, డీలర్ మునయ్య, నారాయణస్వామి, ఎండూరి మోహన్, ఎండూరి గోపాల్ నాయుడు, పార్టీ కార్యకర్తలు భూమా అభిమానులు పాల్గొన్నారు.

**భూమా జగత్ విఖ్యాత్ రెడ్డికి ఘనస్వాగతం పలికిన ఎల్.వి నాయుడు కుటుంబ సభ్యులు**

: మండలం లోని చాకరాజువేముల గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు లింగూట్ల వెంకట నాయుడు కుటుంబం ఆళ్లగడ్డ టీడీపీ యువనాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డికి గ్రామంలో పుష్పగుచ్ఛం అందించి ఘనస్వాగతం పలికారు.



మల్లేశ్వరీచౌదరిని పరామర్శిస్తున్న భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి

# రైతుకు అవగాహనే లక్ష్యంగా పొలంబడి

**- ఏఓ.జి.మల్లేష్ కుమార్**




**సి.బెలగల్ మేజర్ న్యూస్ :** బ్రాహ్మణ దొడ్డి గ్రామంలో బుదవారం పొలం పిలుస్తుందని కార్యక్రమాన్ని నిర్వహించిన మండల వ్యవసాయ అధికారి. మండలంలోని బ్రాహ్మణ దొడ్డి,పోలకల్ రైతు సేవా కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి పొలం పిలుస్తుంది కార్యక్రమం ద్వారా రైతులకు భూసార పరీక్షల గురించి అవగాహన కల్పించారు. సూక్ష్మ పోషకాలు ఆవశ్యకతను తెలియజేశారు. అనంతరం క్షేత్రస్థాయి సిబ్బందితో కలిసి కంది పంటను సందర్శించారు. కంది పంటలో ప్రస్తుతం గూడుకట్టు పురుగు యొక్క ఉనికిని గమనించారు.దీనికి సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని అందుకు నివారణకు ఒక లీటర్ నీటికి న్యువలూరాన్ లేదా ఒక లీటర్ నీటికి 0.5 ఎం.ఎల్ ఫిప్రోనిల్ మరియు 5 ఎంల్ వేప నూనె పిచికారి చేసుకోవడం వల్ల దీనిని నివారించవచ్చని వ్యవసాయ అధికారి రైతులకు తెలియజేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది విహెచ్ఎలు చెంచురాజు,ఊర్మీళ, ఎంపీఇఓ వెంకటేశ్వర్లు, భాస్కర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మెన్



ఎమ్మెల్యే దంపతులను కలిసిన రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్

**ఆళ్లగడ్డ ,మేజర్ న్యూస్:** ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, భార్గవరామ్ దంపతులను బుధవారం రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ నూతన అధ్యక్షులుగా నియమితులైన ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి ఎమ్మెల్యే దంపతులకు పుష్పగుచ్ఛం అందజేసి వారితోపాటు తాలూకా టిడిపి యువనాయకులు భూమా జగద్విఖ్యాతిరెడ్డినికలిశారు. అనంతరం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గా నియమితులైన ధర్మవరం మన్నే సుబ్బారెడ్డికి అభినందనలు తెలియజేశారు. టిడిపి పార్టీని నమ్ముకున్న వారికి మన సీఎం చంద్రబాబు నాయుడు నమ్మకాన్ని వమ్ము చేయరు అని తెలిపారు.

# ముళ్ళపొదల మధ్యలో గ్రామ సచివాలయం




**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పెద్దకడుబూరు గ్రామంలో గత వైసిపి ప్రభుత్వంలో రూ.40 లక్షలతోనూతనంగా నిర్మించిన గ్రామ సచీవాల యంనెం-1 భవనం చుట్టూ దట్టమైన ముళ్ళపొద మద్యన ఉంది. అయితే ఈ భవనంలో విధులు నిర్వహించేందుకు గ్రామసచీవాలయం సిబ్బంది అనాసక్తి కన బరస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే భవనం చుట్టూ ముళ్ళ పోదలో దట్టంగా ఉన్నందున కొందరు లక్ష్మిపేటకుచెందిన కాలనీవాసులు కార్యాలయం అవర ణంలో రాత్రి వేళల్లో బహిర్భూమిగా మార్చడం వల్ల అటు ఉద్యోగులు ఇటు ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. అంతే కాకుండా అక్కడ విషసర్పాలు తిరుగు తున్నా యన్నారు. ఇప్పటికైనా అధికారులు. ప్రజా ప్రతి నిధులు స్పందించి సచీవాలయం భవనం చుట్టుపక్కల ఉన్న ముళ్ళ పోదను వెంటనే తొలగించాలని పలువురు గ్రామస్తులు. సచీవాలయ సిబ్బంది అధికారులను కోరారు.

# శ్రీసరస్వతీదేవిగా దర్శనమిచ్చిన శ్రీభువనగాయత్రి మాత



**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ః** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణ సమీపంలో 44వ నెంబర్ జాతీయ రహదారి ప్రక్కన వెలసిన శ్రీభువన గాయత్రి శక్తిపీఠం ఆలయంలో దేవి శరన్నవరాత్రుల లో భాగంగా బుధవారం శ్రీ సరస్వతీదేవిగా శ్రీభువనగాయత్రి అమ్మవారిని అలంకరించి భువన గాయత్రి పీఠాధిపతి బాల కృష్ణస్వామి ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, కుంకుమార్చనలు, భువన గాయత్రి యజ్ఞం నిర్వహించారు. అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులకు ఆలయ సభ్యులు ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు జూలకంటి రఘునాథ్‌రెడ్డి, లక్ష్మిసరోజ, జగదీష్, రమణాచారి, హరిసింహనాయుడు, రమణాచలం, హరినాథ్‌ఆచారి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతిదేవి అలంకరణలో అమ్మవారు

**డోన్, మేజర్‌న్యూస్ః**

దసరా శరన్నవరాత్రులలో భాగంగా 7వ రోజు పట్టణంలోని అమ్మవారిశాల నందు వెలసిన శ్రీవాసవిమాత అమ్మవారు బుధవారం శ్రీ సరస్వతిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చినట్లు అమ్మవారి శాల కమిటీ సభ్యులు బుధవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారి దర్శనార్థం వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ చేసినట్లు వారు తెలిపారు.



సూర్య

గురువారం | 10 అక్టోబర్ 2024

# కొలనుభారతిలో చిన్నారులకు అక్షరాభ్యాసం

## - సరస్వతి అమ్మవారుగా భక్తులకు దర్శనం



ప్రత్యేక అలంకరణలో సరస్వతి అమ్మవారు

కొత్తపల్లి, మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొనుభారతి పుణ్యక్షేత్రంలో దేవీ శరన్నవరాత్రులను పురస్కరించుకొని మూల నక్షత్రం సందర్భంగా క్షేత్రంలో కొలువుదీరిన అమ్మవారు సరస్వతిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. బుధవారం కొలనుభారతి క్షేత్రంలో ఘనంగా నవరాత్రుల్లో భాగంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి చిన్నారులకు అధిక సంఖ్యలో అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి భక్తులు తరలి వచ్చి అమ్మవారి సన్నిధిలో చిన్నారులకు అక్షరాభ్యాస క్రతువును నిర్వహించారు. వేకువజామునే సరస్వతి అమ్మవారికి చారుగోషిణి నది జలాలతో అభిషేకించారు. అనంతరం కుంకుమార్చనలు, పుష్పార్చన, మహామంగళ హారతులు ఇచ్చారు. వివిధ రకాల పూజలతో అమ్మవారిని అలంకరించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. సరస్వతి అమ్మవారి ముందు చిన్నారుల తల్లిదండ్రులు బియ్యంలో బీజాక్షరాలు దిద్దించి అక్షరాభ్యాస కార్యమాన్ని నిర్వహించారు. అనంతరం సరస్వతి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. దీంతో కొలనుభారతి క్షేత్రం భక్తులతో నిండిపోయింది.

**కొలనుభారతి క్షేత్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే**

నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య కొలనుభారతి క్షేత్రాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పురోహితులు పూర్ణ కుంభంతో ఎమ్మెల్యే గిత్త జయసూర్యకు స్వాగతం పలికారు. క్షేత్రంలోని సరస్వతి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలయ అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామన్నారు. పర్యాటక కేంద్రాలుగా కొలనుభారతి, సంగమేశ్వరంను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్లే ఆలయాలు అభివృద్ధికి నోచుకోలేదని వివరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



చిన్నారులకు అక్షరాభ్యాసం చేస్తున్న తల్లిదండ్రులు



అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు



కొలనుభారతిలో ఎమ్మెల్యే జయసూర్య

---

ఈ క్రాప్ నమోదును

# జిల్లా కలెక్టర్ పరిశీలన

మహానంది, మేజర్‌న్యూస్ : మహానంది మండలంలో వ్యవసాయ అధికారులు నిర్వహిస్తున్న ఈ క్రాప్ బుకింగ్‌ను నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గడియా పరిశీలించారు. బుధవారం ఆమె మండలంలోని శ్రీనగరం గ్రామం వద్ద ఉన్న జమాలయ్య దర్గా వద్ద అరటి పంటలను, తమ్మడ పల్లె గ్రామం వద్ద వరి పైర్లను పరిశీలించారు. ఈ పంట నమోదులో వాస్తవ సాగుదారులు ఉన్నారా లేక అధికారులే ఏమైనా అవకతవకలకు పాల్పడుతున్నారా అన్న విషయం పై కలెక్టర్ పరిశీలనలు చేశారు. రైతులతో పంట సాగుపై చర్చించారు. వారి కష్ట నష్టాలను తెలుసుకున్నారు. ఈ క్రాప్ నమోదులో రైతులు సరైన ఆధారాలు చూపించి కచ్చితంగా పంట నమోదు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరెడ్డి, తదితర అధికారులు పాల్గొన్నారు.



అరటి తోటలో రైతులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

---

జమ్మూ, కాశ్మీర్ ప్రజలు

# బీజేపీకి బుద్ధి చెప్పారు : మారెప్ప

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** దేశంలో ప్రస్తుతం జరిగిన ఎన్నికల్లో జమ్మూ,కాశ్మీర్ ప్రజలు బీజేపీకి తగిన గుణపాఠం చెప్పారని మాజీ మంత్రి, కాంగ్రెస్ నేత మూలింటి మారెప్ప పేర్కొన్నారు. బుధవారం నగరంలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం వ్యవస్థలన్నీ ప్రైవేటు పరం చేయడం, మతం పేరుతో ప్రజల మధ్య చీలికలు తీసుకరావడం, తగాదాలు సృష్టించడం వంటి దుర్మార్గమైన రాజకీయాలు చేస్తుందని విమర్శించారు. ప్రజావసరాలైన కూడు, గూడు, విద్యా, వైద్యం, ఉపాధిలను విస్మరిస్తోందన్నారు. వన్ నేషన్- వన్ ఎలక్షన్ నినాదంతో ముందుకు వెళ్తున్న బీజేపీకి ఈ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. దేశంలో నిరుద్యోగ సమస్యలను బీజేపీ ప్రభుత్వం తీర్చలేకపోతుందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వందరోజుల పాలనపై శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ సూపర్‌సిక్స్ పథకాల ఎప్పుడు చేపడతారో ప్రజలకు వివరించాలన్నారు. ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ సనాతన ధర్మం అంటూ చేసిన వ్యాఖ్యలు వివాద స్పదంగా ఉన్నాయని, తక్షణమే ఆ వ్యాఖ్యలు వెనక్కు తీసుకరావాలన్నారు. మీరు ఏ నామాలు పెడతారో చెప్పాలన్నారు. రాయలసీమ ప్రజలకు మీరు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే వైసీపీకి పట్టిన గతిన భవిష్యతుత మీకు కూడా పట్టిస్తారని ఆయన హెచ్చరించారు.



మాట్లాడుతున్న మారెప్ప

---

# ఆలయాన్ని తీర్చిదిద్దాలి

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** నగరంలోని బళ్లారి చౌరస్తాలో ఉన్న హనుమాన్ ఆలయం కళావిహీనంగా తయారైందని, ఆలయాన్ని తీర్చిదిద్దాలని హిందూ ఆలయ ధర్మ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఆంజనేయులు అన్నారు. బుధవారం ఆలయ ధర్మ పరిరక్షణసమితి ఆధ్వర్యంలో భారీ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ ఆలయానికి సంబంధించి సంబంధించి ప్రహరీగోడ లేదని, ఇనుప కంచె ఉండదని అది కూడా చాలా వరకు పాడైపోయిందన్నారు. హనుమాన్ విగ్రహం రంగులు తేలి దుమ్ము, ధూళితో కళావిహీనమై చాలా అసహ్యంగా కనిపిస్తుందని, ఇది భక్తుల మనోభావాలను దెబ్బతీస్తుందన్నారు. తక్షణమే దీనికి రంగులు వేసి విగ్రహానికి పూర్వ కళ తీసుకరావాలన్నారు. ఆలయ అధికారుల తీరు, దేవాలయ శాఖ అధికారుల తీరు ఇలాగే కొనసాగితే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసి ఏసీ ఆఫీస్ ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శేఖర్, మధు, బ్రహ్మయ్య, విజయ్, రాము, ప్రవీణ్‌కుమార్, గంగాధర్‌గౌడ్ పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

---

# శివయ్యా నీ సొమ్ముకే భద్రత లేదయ్యా ?

- కాల్వబుగ్గ దేవస్థాన మాజీ ఈవో అవినీతి ఆరోపణలపై వాస్తవాలు తేలేనా..?
- అవినీతి ఆరోపణలపై ఈవో ఒక్కడి హస్తమేనా ఇంకా ఎవరైనా ఉన్నారా అని భక్తుల అనుమానం
- విచారణ పేరుతో అధికారుల కాలయాపన మామూలే అంటున్న ప్రజలు

**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** అందరి తప్పు ఒప్పులను కాచే శివయ్య నీ సొమ్ముకే భద్రత లేదయ్యా అని భక్తులు వాపోతున్నారు.హిందువులు పరమ పవిత్రంగా భావించే దేవాలయాల్లో అడుగడుగునా అపవిత్ర సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి సనాతన ధర్మాన్ని కొంతమంది స్వార్థపరులు అధర్మం వైపు నడిపిస్తున్నారని దేవుడి పేరు చెప్పుకొని దోచుకునే వారు కొందరైతే దేవుడికి ఆలయాలకు రక్షణగా ఉండాల్సిన వారే అవినీతి చేస్తే ఎలా అని దేవాలయాలను ఆర్థిక అవసరాలకు వేదికగా మార్చేసుకుంటున్నారని భక్తులు వాపోతున్నారు. మండల పరిధిలోని కాల్వబుగ్గ దేవస్థానం ఆలయ మాజీ ఈవో అనధికారికంగా హుస్సేనాపురం గ్రామంలోని గ్రామీణ బ్యాంకులో ఖాతా ప్రారంభించి ఆలయ భూములకు డిపాజిట్లకు సంబంధించినసొమ్ము లో కోటి 30 లక్షల రూపాయలు దారి మళ్లించి అవినీతి చేశాడంటూ ఆరోపణలు వచ్చిన విషయం అందరికీ తెలిసిందే. ఖాతా ప్రారంభించాలన్న లావాదేవీల నగదు డిపాజిట్ విత్ డ్రా లుచేయాలన్న ఉన్నతాధికారులకు తెలియపరచి చేయాలని కానీ అలా కాకుండా వారికి కావలసిన వ్యక్తులకు అనధికారికంగా లావాదేవీలు జరిగినట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. శివరాత్రి మహోత్సవ ఆహ్వాన పత్రికలో దాదాపు అన్నదానం కోసం250 మంది భక్తులు బియ్యంబస్తాల రూపంలో అన్నదానానికి సహకరిస్తున్నారని ప్రచురించిన కానీ అధికారిక లెక్కల్లో మాత్రం సంవత్సరానికి 89 బస్తాలు మాత్రమే భక్తులు ఇచ్చారని లెక్కలో పేర్కొనడం చర్చనీయాంశంగా మారింది. మండల పరిధిలోని గ్రామాల నుంచే పెద్ద ఎత్తున బియ్యం బస్తాలు అందించడం జరుగుతుందని లెక్కల్లో చూపారా లేదా అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.బియ్యంబస్తాల్లో కూడా అవినీతి జరిగిందంటూ ఆ బియ్యం బస్తాల విషయం కూడా శివయ్యకే ఎరుక అంటూ చర్చించుకుంటున్నారు.



అదేవిధంగాఈ విషయంపై రెండు రోజులుగా ఎండోమెంట్ అధికారులు విచారణ ప్రారంభించినప్పటికీ అవినీతి విషయంపై వాస్తవాలు ఇంకా తెలియలేదా అని ప్రజలు చర్చించుకుంటున్నారు.అంత పెద్ద మొత్తంలో నగదును మాజీ ఈవో ఒక్కడే అవినీతి చేశాడా ఇంకా ఆలయానికి సంబంధించిన పై అధికారులు కానీ కిందిస్థాయి అధికారులు ఎవరైనా సహకరించారా అని భక్తుల ఆలోచనల్లో ప్రశ్నలు మెదలుతున్నాయి . విచారణ పేరుతో అధికారులు కాలయాపన చేస్తున్నారా విచారణలో ఏమి తేలింది అనే విషయము గోప్యంగా ఉంచుతూ అవినీతి ఆరోపణలు ఉన్న ఈవోకు సహకరిస్తున్నారా ఈ విషయంపై ఎండోమెంట్ అధికారులు త్వరగా పరిశీలన చేసి అవినీతి జరిగింటే కఠినంగా శిక్షించాలని .రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల పర్యవేక్షణకు ప్రత్యేక కమిషన్లను ఏర్పాటు చేయడం ద్వారా దోపిడీ చేస్తున్న స్వార్థపరుల ఆట కట్టించవచ్చు అన్న వాదన బలంగా వినిపిస్తోంది అదేవిధంగా దేవాలయాల్లో అవినీతిని తరిమికొట్టేందుకు సర్వరోగ నివారణగా ట్రాన్స్ఫర్ట్స్ ఏర్పాటు చేయాలని భక్తులు ప్రజలు కోరుతున్నారు.

